నవతెలంగాణ
మహబూబ్‌నగర్
బుధవారం 30 ఆగస్టు 2023



ప్రతి కుటుంబానికి అండగా ఉంటాం టీడీపీ

నవతెలంగాణ-మహమ్మదాబాద్

మండల పరిధిలోని తుర్క షేక్ పల్లి గ్రామానికి చెందిన బెస్త దేవమ్మ మంగళవారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న టీడీపీ జాతీయ కార్యదర్శి కాసాని వీరేష్ ముదిరాజ్ ఆమె మృతికి ప్రగాఢ సానుభూతి తెలిపి కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. తాను అందుబాటులో లేనందువల్ల అనుచరుల ద్వారా అంత్యక్రియలకు వారి కుటుంబ సభ్యులకు 5 వేల తక్షణ ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొమిరే లక్ష్మయ్య,మహమ్మదాబాద్ మండల ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షులు జెట్టి నరసింహులు,కొత్త గోపాల్ ముదిరాజ్,వెంకట్ రాములు ఎంపిటిసి,లాలయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బోనాల పండుగ

నవతెలంగాణ- మిడ్జిల్

మండలంలోని దోనూరు , కంచన పల్లి, వస్పుల , చీల్వెర్ మున్ననూరు గ్రామాలలో పోచమ్మ, ఈదమ్మ, కోట మైసమ్మ బోనాలు నిర్వహించారు. మహిళలు తలపై బోనాలను ఎత్తుకొని దేవాలయ చుట్టూ ప్రదక్షిణలు చేశారు . ఎడ్ల బండ్లు తోటి దేవాలయ చుట్టూ ప్రదక్షిణలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు, గ్రామ పెద్దలు, ప్రజాసంఘాల, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వాస్పత్రిలో అన్నీ సమస్యలే

- రేవల్లి మండల కేంద్రంలో పేషంట్లే వైద్యులు ?
- సమయ పాలన పాటించని డాక్టర్లు
- బస్సులు కోసం వైద్యుల వైద్యం, రోగులు ఇబ్బందులు
- శిథిలావస్థలో ఆస్పత్రి భవనం
- పట్టించుకొని పాలకులు

నవతెలంగాణ - రేవల్లి


రేవల్లి మండల కేంద్రంలో ప్రభుత్వాస్పత్రి. 10 గ్రామ పంచాయతీలున్నాయి. ఇక్కడ 12 వైద్యులున్నారు. డాక్టర్లు సమయానికి రానందున, పేషంట్లే చికిత్స చేసు కుంటున్నారు. వైద్యం కోసం సుమారుగా 40 నుంచి 50చేయించు కుంటు న్నారు. 50 బెండ్లులున్నాయి. డాక్టర్లు సమయపాలన పాటించడంలేదని రోగులు తెలిపారు. ఇక్కడికి డాక్టర్లను లేటుగా వస్తుంటారు.రేవల్లి మండలానికి వచ్చే రేవల్లికి వనపర్తి బస్సులు సమయానికి రానందున ఆలస్యమౌతుందని తెలిపారు. కోడేరు, కొల్లాపూర్ బస్ కు వచ్చి నాగపూర్ బస్ స్టాప్‌లో దిగి అక్కడ నుంచి రేవల్లి మండలానికి రెండున్నర కిలోమీటర్ల వరకు కాలినడక తో నడుచుకుంటూ రావల్సివస్తుందని డాక్టర్లు చెప్పారు. మిగతా అధికారులు , పాఠాలు బోధించే ఉపాధ్యా యులకు కూడా బస్సుల కోసం వేచి చూడాల్సి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

శిథిలావస్థకు చేరిన ఆస్పత్రి

మండల కేంద్రంలో ఏళ్ల కింద నిర్మించిన ప్రభుత్వాస్పత్రి భవనం శిథిలమైంది. పైకప్పు పెచ్చులూడి ఇనుప చువలాలు తేలాయి. పలుచోట్ల పెచ్చులు అంచులు



అంచులు గా ఒకేసారి నాలుగు ఫీట్ల విస్తీర్ణంలో పడే అవకాశం ప్రమాదకరంగాఉంది. ఎప్పుడు మీద పడతాయోనని సిబ్బంది అంటున్నారు.అంతేకాదు మెము భయం భయంగా విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. ,దావఖానకు వచ్చే రోగులు సైతం ఎప్పుడు ఏం జరుగుతుందోనని బెంబేలెత్తిపోతున్నారు. వచ్చిన రోగులకు కనీసం తాగునీటి సౌకర్యం కూడా లేదన్నారు. పేషంట్ల వెంట వచ్చిన కుటుంబ సభ్యులకు కూర్చోవడానికి కుర్చీలు లేవు. మరుగుదొడ్ల మూత్రశాలలు పరిస్థితి అయితే చెప్పనవసరమే లేదు. పేషంట్ల పడక గదిలో కొన్ని చోట్ల ఫ్యాన్లు సరిగా పనిచేయడం లేదు, కొన్నిచోట్ల స్విచ్ బోర్డులలో విద్యుత్ తీగలు కనబడుతున్నాయి, వాటికి సరైన రక్షణ బాక్స్ లేదు. ఆస్పత్రికి ఎవరు వస్తున్నారు? ఎవరు పోతున్నారు తెలుసుకోవడానికి ఒక సీసీ కెమెరా కూడా లేదన్నారు.ఆస్పత్రి లో వీధి కుక్కలు పేషెంట్ల రూమ్‌లలో తిరుగుతూ అక్కడే చేరదీరుస్తుంటాయి. రోగులు రోజు



> ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్లు సమయానికి రానందున, పేషంట్లే చికిత్స చేసుకుంటున్నారు. వైద్యం చేయించుకుంటున్న రోగులు డాక్టర్ల కోసం గంటలు తరబడి కూర్చోవాలంతే.. మా అవస్థలకు తట్టుకోలేకనే దెబ్బలకు చికిత్స తప్పని పరిస్థితిలో మేమే చేసుకుంటున్నామని కొందరు రోగులు తెలిపారు.

ఇక్కడ ఇబ్బందులు పడుతున్న పట్టించుకునే నాధుడే లేకుండా పోతున్నారని స్థానికులు ఆవేదన చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు కొత్తభవనం నిర్మించాలని తెలిపారు. అదేవిధంగా ఆర్టీసీ బస్సులు మరికొన్ని వేసి ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా చూడాలని కోరారు. డాక్టర్లు సమాయ పాలన పాటించి నాణ్యమైన మందులను అందించాలని తెలిపారు. మండల కేంద్రంలోని ప్రభుత్వాస్పత్రికి అధిక నిధులు మంజూరు చేసి నూతన భవనం నిర్మించి ,వాటిలో సమస్యలను పరిష్కారించాలని సిబ్బంది, రోగులు కోరారు.



పేదలకు అండగా ఉందాం

- కాంగ్రెస్ నాయకులు విజయకుమార్



నవ తెలంగాణ- మిడ్జిల్

ఆపదలో ఉన్న పేదలకు అండగా ఉంటామని కాంగ్రెస్ నాయకులు విజయ్ కుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని వాడ్యాల గ్రామానికి చెందిన అనేగళ్ల శ్రీశైలం అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు గడ్డల విజయ్ కుమార్ గ్రామ కాంగ్రెస్ నాయకులతో కలిసి మృతదేహాన్ని సందర్శించి నివాళ్ళు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు పేద కుటుంబాలకు అండగా ఉండాలని ఉద్దేశ్యంతో మృతుడి కుటుంబానికి రూ.5000 ఆర్థిక సహాయం అతని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకటేష్ గౌడ్, మాదారం మల్లయ్య, బిర్లా మల్లయ్య, మంగలి రమేష్, బీరయ్య, తిరుపతయ్య, బాలయ్య, రజాక్, ఖాజా, తేజ, గడ్డల రమేష్, గజ్జల మహేష్, బాలయ్య, అంజయ్య శేఖర్, కృష్ణయ్య, భాష, మహేష్, వెంకటేష్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ కరాటే పోటీల్లో అప్పనపల్లి విద్యార్థుల ప్రతిభ



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

జడ్చర్ల పట్టణంలో ఇటీవలే జరిగిన జాతీయస్థాయి కరాటే పోటీల్లో జిల్లా కేంద్రం అప్పనపల్లి మున్సిపల్ వార్డు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటి పతకాలు సాధించినట్లు సీనియర్ కరాటే మాస్టర్ నవీన్ కుమార్ తెలిపారు. మంగళవారం పతకాలు సాధించిన విద్యార్థులను పాఠశాల హెడ్మాస్టర్ ఫౌజియా భాను అభినందించారు. విద్యార్థులు చదువుతోపాటు కరాటే మార్షల్ ఆర్ట్స్ లో రాణించాలని కోరారు. తమ పాఠశాల విద్యార్థులు కరాటే పోటీల్లో పతకాలు సాధించడం సంతోషంగా ఉందన్నారు. కరాటే మాస్టర్ నవీన్ కుమార్ మాట్లాడుతూ జాతీయస్థాయి కరాటి పోటీల్లో ఎం.నందిని, పూజిత, ఎస్. నందిని, తేజస్విని ప్రథమ స్థానంలో బంగారు పతకాలు, హారిక, హరిణి, ఐశ్వర్య ద్వితీయ స్థానంలో రజత పతకాలు సాధించినట్లు తెలిపారు. అదేవిధంగా జయరాం నాలుగో స్థానంలో నిలిచినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉచితంగా కరాటే శిక్షణ అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ట్రాఫిక్‌పై అవగాహన



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

విద్యార్థులు ప్రతిరోజు కళాశాలకు వస్తునందున ట్రాఫిక్ నిబంధనల పై అవగాహన కలిగి ఉండాలని ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు అన్నారు. మంగళవారం జిల్లా ఎస్పీ కె నరసింహ ఆదేశాల మేరకు ప్రభుత్వ వృత్తివిద్య జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ట్రాఫిక్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు అందరూ ద్విచక్రవాహనంపై వెళ్ళేటప్పుడు తప్పకుండా హెల్మెట్ పెట్టుకోవాలి, అతివేగంగా నడపరాదని , అదేవిధంగా ట్రిపుల్ రైడింగ్, సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ చేయరాదని వారు సూచించారు. మైనర్లు వాహనాలు నడిపితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని , ట్రాఫిక్ రూల్స్ అన్ని పాటించాలని, యువత చెడు కు త్వరగా ఆకర్షితులై ప్రేమ, ర్యాగింగ్ లాంటివి చేయకుండా చదువు దృష్టి పెట్టాలని వారు సూచించారు. ఈ కార్యక్రమం కు ముఖ్య అతిథిగా. రవి చిన్న పిల్లల ఆసుపత్రి వైద్యులు డాక్టర్ శంకర్ మాట్లాడుతూ విద్యార్థుల కు ఆక్సిడెంట్ అయినా తరువాత జరిగే పరిణామాలు గురుంచి వివరించి ట్రాఫిక్ రూల్స్ తప్పకుండా పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గోపాల్, రమేష్, గఫార్ 250 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

ఆశాలకు కనీస వేతనాలు చెల్లించాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దీప్లానాయక్

నవతెలంగాణ -జడ్చర్ల

ఆశా కార్యకర్తలకు కనీస వేతనాలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దీప్లానాయక్ అన్నారు. ఆశవర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా జడ్చర్లలో భారీ ర్యాలీ నిర్వహించి, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశ కార్యకర్తలకు ఫిక్స్ వేతనం రూ. 18 వేలు నిర్ణయించాలన్నారు. అదేవిధంగా ఇతర సమస్యలను పరిష్కరించాలన్నారు.ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు సబ్ సెంటర్స్ దవాఖానాల్లో పనిచేయాలని ప్రభుత్వం చెబుతున్నది ఒకవైపు పని భారం పెరిగిందన్నారు.వచ్చే పారితోషికాలు సరిపోక ఆశ వర్కర్లు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. గతం కంటే పని భారం పెరిగింది. రిజిస్టర్ రాయడం, సర్వేలు చేయడం, ఆన్‌లైన్ పనులు చేయడం బీపీ, షుగర్, థైరాయిడ్, తదితర అన్ని రకాల జబ్బులను ఆశ కార్యకర్తలు గుర్తిస్తున్నారు. 2021 జులై నుండి డిసెంబర్ వరకు ఆరు నెలల ఏరియర్స్ ఇప్పటివరకు చెల్లించలేదన్నారు. పని భారాన్ని తగ్గించాలన్నారు. ఆశలపై అధికారుల వేధింపులను అరికట్టాలి. ఆశాలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి పర్మినెంట్ చేయాలన్నారు. ఇతర సమస్యలన్నిటిని ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, లేకుంటే సెప్టెంబర్ 11న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్



యూనియన్ జిల్లా అధ్యక్షురాలు సుగుణ, ఆశా యూనియన్ నాయకురాలు సావిత్రి, అమృత, శివ లీల, జయలక్ష్మి, పద్మ అలివేలు, రాధా, వినీల తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి : ఆశా కార్యకర్తలకు కనీస వేతనం నెలకు 18 వేల రూపాయలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వి కురుమూర్తి డిమాండ్ చేశారు. తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సీఐటీయూ అనుబంధం ఆధ్వర్యంలో ఈరోజు భూత్పూర్ మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయం దగ్గర ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కారం చేయాలని ధర్నా చేశారు. అనంతరం తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు అనురాధ, యాదమ్మ , ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

నేషనల్ లెవల్ కరాటేలో షోటోకాన్ విద్యార్థుల ప్రతిభ

- గ్రాండ్ చాంపియన్‌షిప్ సాధించిన అర్ష్ జమీల్
- అభినందించిన క్లబ్ ఫౌండర్ జహంగీర్ పాష ఖాద్రీ



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

హైదరాబాద్ లో సోమవారం రాత్రి వరకు జరిగిన నేషనల్ లెవల్ కరాటే చాంపియన్షిప్ (ఆర్‌ఎస్ కేఏఐ కప్)లో జిల్లా కేంద్రానికి చెందిన కింగ్ షోటోకాన్ కరాటే క్లబ్ విద్యార్థులు ప్రతిభచాటి పతకాలు సాధించినట్లు క్లబ్ ఫౌండర్ జహంగీర్ పాష ఖాద్రీ తెలిపారు. మహ్మద్ అర్ష్ జమీల్ కటాస్ లో ఓపెన్ గ్రాండ్ చాంపియన్‌షిప్ సాధించి రూ.15,000 నగదు బహుమతి అందుకున్నట్లు తెలిపారు. అమాన్ ఖాన్ 14 ఏళ్ల విభాగంలో బంగారు పతకం, గ్రాండ్ చాంపియన్షిప్, రూ.1000 నగదు బహుమతి సాధించినట్లు తెలిపారు. అదేవిధంగా సాబేర్ పాషా అండర్ - 12 విభాగం లో కటాస్ లో బంగారం పతకం , రన్నరప్ గ్రాండ్ ఛాంపియన్షిప్ సాధించినట్లు తెలిపారు. ఆయా విభాగాల్లో మహ్మద్ ఉజేఫ్ షరీఫ్, ఆది నవీన్ కుమార్, సాయి ప్రణీత్, సూఫియాన్ అలీ, మెహ్విష్ ఖాన్ బంగారు పతకాలు, మెహవిష్ మోనాల్, ఫర్హాన్‌అలీ, ఒవేస్ రజత పతకాలు, అమాన్‌అలీ, ఒవేజ్ కాంస్య పతకాలు సాధించినట్లు తెలిపారు. వీరు గత కొన్నేళ్ల నుంచి కింగ్ షోటోకాన్ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని మహాత్మాగాంధీ రోడ్డు స్కూల్ ఆవరణలో కరాటే శిక్షణ తీసుకుంటున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. పతకాలు సాధించిన విద్యార్థులను కింగ్ షోటోకాన్ క్లబ్ ప్రతినిధులు అభినందించారు. మాస్టర్ జహంగీర్ పాషా ఖాద్రీ ఆధ్వర్యంలో విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో పతకాలు సాధిస్తున్నట్లు తెలిపారు. ఈ విద్యార్థులు అక్టోబర్ 1వ తేదీ నుంచి ముంబై లో జరిగే 2వ అంతర్జాతీయ కరాటే పోటీలకు వెళుతున్నట్లు తెలిపారు.

కరాటే పోటీలలో సెంట్ మేరీ హై స్కూల్ విద్యార్థుల ప్రతిభ



నవతెలంగాణ- మిడ్జిల్

జడ్చర్ల పట్టణంలో ఈ నెల 27వ తేదీన 15 మా జాతీయస్థాయి ఇన్విటేషన్ కరాటే ఛాంపియన్ పోటీలు నిర్వహించారు .ఈ పోటీలకు వివిధ రాష్ట్రాలకు చెందిన 1000, విద్యార్థి విద్యార్థులు తో పోటీపడి సెంటిమెంట్ హైస్కూ ల్ల విద్యార్థులు ప్రతిభ చాటారని కరస్పాండెంట్ జోసెఫ్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని సెంటిమెంట్ హైస్కూల్లో కరాటే పోటీలలో ప్రతిభ చాటి బంగారు వెండి పథకాలు సాధించారని ఆయన తెలిపారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడలు కరాటేలో రాణించాలని సూచించారు. ప్రతి విద్యార్థికి కరాటే ఆత్మ రక్షణగా నిలుస్తుందన్నారు. కరాటే నేర్చుకోవడం ద్వారా విద్యార్థిని విద్యార్థులకు మనోధైర్యం కలుగుతుందని తెలిపారు. అనంతరం విద్యార్థులకు అధ్యాపకుల బృందం ఘనంగా సన్మానించారు. ఎంప్రయిల్ జోసెఫ్ , డైరెక్టర్స్ షీనా జోసెఫ్ , శినీష్ , ప్రిన్సిపల్ రవికుమార్, వైస్ ప్రిన్సిపాల్ లింగం, ఉపాధ్యాయులు, జాన్ ప్రకాష్, సుకుమన్, హేమలత, అరుణ్, నస్రీన్, విద్యార్థులను అభినందించడం అభినందించారు. ఈ విద్యార్థులు జీకే మాస్టర్ షో తో ఖాన్ కరాటే డు ఇండియాలో శిక్షణ తీసుకుంటున్నట్లు, ఆల్ ఇండియా సీనియర్ కరాటే మాస్టర్ ఎండి గౌస్ తెలిపారు .ఆ విద్యార్థులు, కతస్ విభాగంలో, దీక్షిత, సుమయ్య అభిషేక్, రెహమాన్, అబ్దుల్ మాలిక్, అక్షిత్, బంగారు పతకం కుమితే విభాగంలో, నిలువ నాయక్, అంజి ద్రాక్ష స్త్రీ, ప్రవీణ్ బంగారు పథకాలు సాధించారు. ఈ, గెలుపొందిన విద్యార్థులను పథకాలు అందించి విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో సీనియర్ కరాటే మాస్టర్ తెలంగాణ చీఫ్ సయ్యద్ ఇలియాస్ పాల్గొని విద్యార్థులను అభినందించడం జరిగింది అని సీనియర్ కరాటే మాస్టర్ ఎండి గౌస్ తెలిపారు తదితరులు పాల్గొన్నారు.



ఉదండాపూర్ రిజర్వాయర్, టర్నల్ పనుల పరిశీలన

నవతెలంగాణ -బాలానగర్

జడ్చర్ల సమీపంలోని నిర్మిస్తు తున్న 16 టీఎంసీ ల రిజర్వాయర్ ఉదండాపూర్ 9 కి.మీ టర్నల్ పనులు శరవెగంగా చేస్తున్నారు. కేసీఆర్ సహకారంతో స్థానిక ఎమ్మెల్యే డా. లక్ష్మా రెడ్డి కృషి వల్ల 5600/- కోట్లు రాష్ట్ర ప్రభుత్వ నిధులు మంజూరు చేసింది. ప్రాజెక్టు పనులు చివరి దశలో పనులు జరుగుచున్నవి. మంగళవారం పనులను జడ్పీటీసీ కళ్యాణ్ లక్ష్మణ్ నాయక్ పరిశీలించారు. రాబోయే రోజుల్లో (434000)నాల్గు లక్షల ముప్పైది నాల్గు వేలు ఎకరాలకు సాగు నీరు అందిచడం ద్వారా జడ్చర్ల నియోజకవర్గం సస్యాసమలం అవుతుందన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత సి, ఎం. కేసీఆర్ వ్యవసాయ రంగానికి అన్ని విధాలుగా ఆదుకోవడం వల్ల రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు, కరువు జిల్లాగా ఉన్న పాలమూరు జిల్లాకు నది జలాలు ద్వారా సస్యాసమలం చేయడానికి సహకరిస్తున్న గౌరవ సి. ఎం ఎమ్మెల్యేల జిల్లా ప్రజల తరుపున కృతజ్ఞతలు. తెలిపారు. జడ్చర్ల నియోజకవర్గానికి అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తూ, అర్హులైన వారికి సంక్షేమ పథకాలు ద్వారా ఉపాధి, ఆర్థిక సహకారాలు చేస్తున్న స్థానిక ఎమ్మెల్యే డా. లక్ష్మా రెడ్డి రాబోయే రోజుల్లో అన్ని వర్గాల ప్రజలు అండగా ఉంటారని తెలిపారు. మునుముందు నియోజకవర్గం మరింత అభివృద్ధి కోసం గౌరవ లక్ష్మారెడ్డి నాయకత్వానికి బలపర్చుటకు ప్రతిఒక్కరు ముందుకు వస్తున్నారు.

నీటి ట్యాంకర్ లారీని ఢీకొన్న లారీ : ఇద్దరికీ గాయాలు

పెబ్బేరు : పెబ్బేరు మండల పరిధిలోని రంగాపూర్ సమీపంలో 44వ జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికీ గాయాలైనట్టు ఎస్సై జగదీశ్ రెడ్డి తెలిపారు. మంగళవారం సాయంత్రం రోడ్డుపై మొక్కలకు నీటిని పడుతున్న నీటి ట్యాంకర్ లారీని గోపాల్పేట నుండి పలుగురాయి లోడుతో మద్రాసు వెళ్తున్న లారీ ట్యాంకర్ ను వెనుక భాగంలో ఢీకొట్టడంతో ట్యాంకర్ లారీ రోడ్డుపై బోల్తా పడింది. వెనుక నుండి ఢీ కొట్టిన లారీ డ్రైవర్ చాంద్ పాషా కు ట్యాంకర్ దగ్గర నీటిని పడుతున్న బాలయ్యకు గాయాలైనట్లు ఎస్సై తెలిపారు. ఇరువురిని చికిత్స నిమిత్తం కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని నేషనల్ హైవే సూపర్వైజర్ విజయ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు

వానాకాలంలో ఎండాకాలం

- మండుతున్న ఎండలకు ఎండుతున్న పంటలు.
- పంటలపై ఆశలు వదులుకున్న రైతన్నలు

బాలానగర్ : ఈ సంవత్సరం ఖరీఫ్ సీజన్లో వర్షాలు అధికంగా కురుస్తాయని రైతన్నలు వర్ష ఆధారానికి ఎక్కువగా పంటలను సాగు చేశారు. అయితే జూలై చివరి వారంలో పది రోజులపాటు కురిసిన వర్షానికి రైతులు ఉల్లాసంగా ఉత్సాహంగా విత్తనాలు,రసాయన ఎరువులు తెచ్చి సాగు చేశారు ..నాటి నుంచి నేటి వరకు వర్షం రాక పోవడంతో రైతన్నలు పంటల పైన ఆశలు వదులుకొని పరిశ్రమలకు అడ్డమీది కూలీలగా వెళు న్నారు. ఇదేమిటని కొందరు ప్రశ్నించగా అప్పులు తెచ్చాము పంటలు సాగు చేశాం వరుడు రాకపోవడంతో చేసిన పంటలన్నీ ఎండిపోయాయి అని రైతన్నలు ఇప్పటికే కొంతమంది రైతులు మొక్కజొన్నను పశువుల మీద వాడుకుంటున్నారు. పంటల పైన పూర్తిగా నమ్మకం పోయినట్లు



రైతన్నలు తెలిపారు.గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం రైతులు అధికంగా మొక్కజొన్న, జొన్న ,కంది,పత్తి తదితరుల పంటలను సాగు చేశారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం ఎక్కువగా నష్టపోయామని రైతులు తెలిపారు.

అడ్రస్ లేని వ్యవసాయ శాఖ అధికారులు.

ఖరీఫ్ సీజన్లో వర్షాధారానికి సాగుచేసిన పంటలు ఎండిపోవడంతో కనీసం వ్యవసాయ శాఖ సిబ్బంది పరిశీలించటం లేదని రైతులు తెలిపారు. ఇప్పటికైనా ఎంతమంది రైతులు వేసిన పంటలు వెళ్లిపోయాయి.వాటి నివేదికను ప్రభుత్వానికి పంపిస్తే పరిహారం ఏమైనా వస్తుందో ఏమోనని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రెండో విడత గొర్రెల పంపిణీ

నవతెలంగాణ- ఆత్మకూరు

అమరచింత పట్టణంలో మంగళవారం శ్రీకృష్ణ యాదవ సంఘం సోదరులకు రెండో విడత మంజూరైన ఆరు యూనిట్ల గొర్రెలను ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఐటి కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంగమ్మ, యాదవ సంఘం నాయకులు రాజేష్, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు రమేష్ ముదిరాజ్ ,పట్టణ కార్యదర్శి చిన్న బాలరాజు, టిఆర్ఎస్ నాయకులు, యాదవ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

చలో మైదాన్ అవగాహన కార్యక్రమం

వనపర్తి : జాతీయ క్రీడా దినోత్సవ సందర్భంగా చలో మైదాన్ అవగాహన కార్యక్రమాన్ని జిల్లా యువజన మరియు క్రీడా శాఖల అధికారి శ్రీ సుదీర్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక బాలుర జూనియర్ కళాశాల మైదానంలో వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా పరిషత్ చైర్మన్ ఆర్. లోకనాథ్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. విద్యార్థిని,విద్యార్థులు మరియు యువకులు ప్రతిరోజు కనీసం అరగంట సేపు వారికి నచ్చిన ఆటలు ఆడాలని,వ్యాయామం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ గారు,డిఐఇఓ జాకీర్ హుస్సేన్ ,కళాశాల ప్రిన్సిపాల్ మద్దిలేటి ,స్కూల్ గేమ్స్ సెక్రటరీ సురేందర్ రెడ్డి , పి డి లు,పి ఇ టి లు మరియు సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు. సీనియర్ ఆటగాళ్లు అయిన దామోదర్ రెడ్డి గారు,గోపి గారు,ఇస్మాయిల్ గారు,ఎర్నెస్ట్ గారు,విజయ్ గార్లను క్రీడా దినోత్సవం పురస్కరించుకొని సన్మానించడం జరిగినది,చివరగా కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులచే యువ ప్రతిజ్ఞను చేయించడం జరిగినది కార్యక్రమం అనంతరం హాకి మరియు ఫుట్బాల్ మ్యాచ్లను ఆడించి,బహుమతి ప్రదానం చేశారు.

వీధులన్నీ పరిశుభ్రంగా ఉంచాలి : జిల్లా ఆదనపు కలెక్టర్



వనపర్తి : గ్రామ పంచాయతీలో ప్రతి రోజూ ఇంటింటి నుండి చెత్త సేకరణ చేసి వీధులన్నీ పరిశుభ్రంగా పరిశుభ్రంగా ఉంచుకోవాలని అదనపు కలెక్టర్ యస్ తిరుపతి రావు సూచించారు. జూనియర్ పంచాయతీ సెక్రటరీలను క్రమబద్ధికరించడం లో భాగంగా మంగళవారం పడమటి తాండా, వెంకటాపుర్, కాసిం నగర్, అప్పయిపల్లి, నాగమ్మ తాండా గ్రామాలను సందర్శించి పంచాయతీ సెక్రటరీల పని తీరును పరిశీలించారు. గ్రామ పంచాయతీ టాక్స్ వసూలు, జనన మరణాలు రికార్డులు, గ్రీన్ బడ్జెట్, హరిత హారం, పారిశుధ్యం పనులను పరిశీలించారు. అదేవిధంగా వైకుంఠ ధామంలో కల్పించిన ఏర్పాట్లు, నర్సరీలు, సెగ్రిగేషన్ షెడ్ లను తనిఖీ చేశారు. డీపీఓ సురేష్ , సర్పంచ్ లు, ఎంపిడిఓ లు, ఎంపిఓ లు, తదితరులు అదనపు కలెక్టర్ వెంట పాల్గొన్నారు.

సమగ్ర శిక్షణా ఒప్పంద ఉద్యోగాల జేపీసీకి కాంగ్రెస్ మద్దతు



వనపర్తి : సమగ్ర శిక్షణా ఒప్పంద ఉద్యోగాల జేఏసీకి కాంగ్రెస్ ఎప్పుడు సంపూర్ణ మద్దతు ఉంటుందని ఏఐసీసీ కార్యదర్శి, టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి తెలిపారు. వనపర్తి జిల్లా కార్యాలయ సమీపాన డిపిఓ ఉద్యోగులు, ఎం ఐ ఎస్ సి ఓ ఎస్, సి సి ఓ ఎస్, సి ఆర్ ఓ ఎస్ ఎస్, కేజీబీవీ అండ్ యు ఆర్ ఎస్ టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది చేస్తున్న రిలే నిరాహార దీక్షలకు మాజీమంత్రి మద్దతు తెలిపారు. రెగ్యులర్ చేయాలని, లేని పక్షంలో మినిమమ్ టైం స్కేల్ ఉద్యోగ భద్రత కల్పించాలని వారు చేస్తున్న డిమాండ్లు సరైనవేనన్నారు. న్యాయమైన డిమాండ్ లను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తప్పకుండా మీ హామీలను నెరవేరుస్తామని హామీ ఇచ్చారు.

రైతంగాన్ని విస్మరించిన రాష్ట్ర ప్రభుత్వం

వీపనగండ్ల : రాష్ట్ర ప్రభుత్వం రైతన్న విస్మరించిందని కాంగ్రెస్ పార్టీ మండల కిసాన్ సెల్ అధ్యక్షులు వెంకటరెడ్డి అన్నారు హైదరాబాదులో నిర్వహించిన రైతు కోసం కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర , అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహారం అమలు చేయడంలో వైఫల్యం చెంది ందన్నారు. రుణమాఫీ ఏకకాలంలో చేయకుండా నిర్లక్ష్యం చేస్తూ ప్రస్తుతం రుణమాఫీ చేస్తున్నామని అది ఒడ్డికి సరిపోతుందన్నారు. ధరణి తీసుకొచ్చి రైతుల భూములను రైతులకు తెలియకుండానే సీఎం కేసీఆర్ బుట్టలో వేసుకోవడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో దళిత గిచ్చిన భూములను లాక్కోవడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ మూడు నెలల తర్వాత అధికారంలోకి వచ్చిన వెంటనే రైతన్నకి పెద్ద పీట వేస్తుందని అన్నారు

ఘనంగా బోనాలు

నవతెలంగాణ- వీపనగండ్ల

మండల పరిధిలోని గోవర్ధనగిరి ,గోపాల్దిన్నె పలు గ్రామాలలో ఘనంగా బోనాల పండుగ వేడుకలను ప్రజలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లో పోచమ్మ ,పెద్దమ్మ, సుంకులమ్మ, బోనాలు తో మహిళలు పెద్ద ఎత్తున గ్రామంలో ఊరేగింపుగా వెళ్లి ఆయా గుడిలో దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించారు.

రియల్ ఎస్టేట్ వ్యాపారి పై కేసు నమోదు...

నవతెలంగాణ పెబ్బేరు

పెబ్బేరు పట్టణానికి చెందిన రైతు. నరసింహారెడ్డి పోలీస్ స్టేషన్లో చేసిన ఫిర్యాదు మేరకు పెబ్బేరు మునిసిపాలిటి పరిధిలోని సర్వే నంబర్ 455 మరియు 456 లో డాక్యుమెంట్స్ టాంపరింగ్ చేసి అక్రమంగా వెంచర్ వేశాడని రైతు ఫిర్యాదు మేరకు గోనెల. నరేష్ కుమార్ అనే రియల్ ఎస్టేట్ వ్యాపారి పై .137/2023 ఆధారంగా క్రిమినల్ కేసు అండర్ సెక్షన్ 420,468, 471, 427, 447 రెడ్ విత్ 34 సెక్షన్ల కింద కేసు నమోదు చేశామని ఎస్సై జగదీష్ రెడ్డి తెలిపారు. అంతే కాకుండా ఈ వెంచర్ లో అక్రమంగా ప్లాట్స్ కొనుగోలు చేసి సదరు రైతు భూమిని కబ్జా చేయాలని ప్రయత్నిస్తున్న . రాజా గౌడ్ . మధు సూదన్ గౌడ్ , విష్ణు వర్ధన్ గౌడ్ మరియు గొనెల ఎల్లయ్య పై కేసు నమోదు చేయటం జరిగిందనీ ఎస్సై తెలిపారు.

క్రీడలలో పేరు ప్రతిష్టలు తెచ్చుకోవాలి



నవతెలంగాణ -మదనాపురం

క్రీడలలో పేరు ప్రతిష్టలు తెచ్చుకోవాలని ఎంపిపి జన్ను పద్మావతమ్మ అన్నారు.క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వాన్ని పెంచుతుందని సూచించారు.మంగళవారం ద్యాన్ చంద్ జయంతి సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని మదనాపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల అవరణలో మండల స్థాయి క్రీడల పోటీలను ఎస్జీఎఫ్ అధ్వర్యంలో నిర్వహించారు.మదనాపురం,దుప్పల్లి, అజ్జకోలు,కొన్నూర్ గ్రామాలలోని ఉన్నత పాఠశాల బాలబాలికలు,కేజీబివి బాలికలు, గురుకుల విద్యార్థులు కబడ్డీ,వాలీబాల్, ఖోఖో పోటీలలో ఆడారు.మూడు ఆటలలో ఎంపికైన విద్యార్థులను జిల్లా స్థాయికి ఎంపిక చేసినట్లు ఆమె వివరించారు.అనంతరం మండల విజేతలను ఉపాధ్యాయ సిబ్బందితో కలిసి అభినందించారు.కార్యక్రమంలో ఎంఈఓ కృష్ణయ్య, మార్కెట్ చైర్మన్ శ్రావణ్ కుమార్ రెడ్డి,సర్పంచ్ రామ్ నారాయణ,కో ఆప్షన్ సభ్యులు చాంద్ పాషా,ప్రధానోపాధ్యాయులు నిర్మలాదేవి, ఆంజనేయులు, అధిక్అహ్మద్, మహేందర్ గౌడ్,సుదర్శన్ రావ్,రామచంద్రమ్మ,ఆయా గ్రామాల పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థిని, విద్యార్థినీలు పాల్గొన్నారు.

వయోజనులంతా ఓటరుగా నమోదు కావాలి : కలెక్టర్

వనపర్తి : 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తెలిపారు. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల లో మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ విద్యార్థినిలకు ఓటు హక్కు పై అవగాహన కల్పించడం జరిగింది. రాజ్యాంగం పట్ల ఉన్న హక్కులలో ఓటు హక్కు ఒకటి అని తెలిపారు. ఓటు అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు అవ్వకపోయి ఉంటే ఫారమ్ 6ద్వారా ఆన్ లైన్ లో కానీ ఆఫ్ లైన్ లో కానీ ఓటరుగా నమోదు చేసుకోవాలని చెప్పారు. అదేవిధంగా దివ్యాంగులు అయి ఉంటే పిడబ్ల్యుడి ఓటరుగా నమోదు చేసుకోవాలని వారికి పోలింగ్ స్టేషన్ కి వెళ్లలేని పరిస్థితి ఉంటే ఇంటి దగ్గరే ఓటు వేసే వెసులుబాటు కల్పించడం జరిగిందని తెలిపారు. విద్యార్థినులతో వారి ఉన్నత భవిష్యత్తుకు సంబంధించి ఉన్నత చదువులు పై వారితో సంభాషించడం జరిగింది. మంచి విద్యతోనే వ్యక్తి సమాజంలో గుర్తింపు పొందుతారని సూచించారు.



కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎం డి జబ్బార్

నవతెలంగాణ - పాన్‌గల్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీపీఐ(ఎం) పార్టీ వనపర్తి జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్ ప్రభుత్వాలకు డిమాండ్ చేశారు. మంగళవారం సీపీఐ(ఎం) పార్టీ పాన్‌గల్ మండల విస్తృతస్థాయి సమావేశం ఎం వెంకటయ్య అధ్యక్షతన జరిగింది ఈ సమావేశాన్ని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎం డి జబ్బార్ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు.. బీజేపీ పాలనలో ప్రజలకు వరగబెట్టింది ఏమీ లేదని విమర్శించారు. కేవలం కార్పొరేట్ శక్తులకు మాత్రమే ప్రోత్సహించే కార్యక్రమం చేస్తున్నాడు అన్నారు. ఫలితంగా మధ్యతరగతి, పేదల మీద భారాలు మోపుతున్నారన్నారు. మోడీ పాలనలో మతతత్వాలు రెచ్చగొట్టి మత వైశ్యామ్యాలను పెంచడం జరుగుతుందని విమర్శించారు. నిత్యవసర సరుకుల ధరలు విపరీతంగా పెంచి ప్రజలను నడ్డి విరచడం జరిగిందన్నారు. కార్పొరేటు శక్తులకు ధనవంతులకు రాయితీలు కల్పించి ప్రభుత్వ సంస్థలను ప్రైవేటీకరణ చేయడం ప్రజాధనాన్ని లూటీ చేయడం జరుగుతుందన్నారు. ఉపాధి హామీ పని పథకంలో ప్రజల యొక్క



జీవన ప్రమాణాలు తగ్గించి ఉపాధి పని పథకానికి తూట్లుకొడవడం జరిగిందన్నారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం ఎందుకు ఇవ్వలేదని ఆయన ప్రశ్నించారు. మరోవైపు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా నేనేమి తక్కువ కాదని కేంద్రము అడుగుజాడల్లో నడుస్తూ ప్రజల సమస్యలను పరిష్కరించడంలో విఫలమైయిందని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇండ్లు, స్థలాలు, సంక్షేమ పథకాలు అమలు చేస్తామన్న ప్రభుత్వం నేటికీ అమలు చేయకుండా కాలయాత్ర చేస్తూ ప్రజలను మోసం చేస్తుందని వారు ఆరోపించారు. రెండు ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా ప్రజలందరూ సమరశీల పోరాటాలు చేసి సాధించుకోవాలని వారు పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 1 నుండి 7 వరకు కేంద్ర ప్రభుత్వం అరాచకానికి వ్యతిరేకంగా ఉద్యమాలు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. 10 నుండి 17 వరకు వీర తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవ కార్యక్రమాలను ఊరూర నిర్వహించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎం.బాల్య నాయక్ మండల కార్యదర్శి జి. దేవేందర్, మండల నాయకులు గంధం భగత్, జిబీమయ్య ,నరేందర్, మండ్ల కృష్ణయ్య ,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

'శాంతి భద్రతల పరిరక్షణ కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం '

వనపర్తి : శాంతి భద్రతల పరిరక్షణ కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నామని వనపర్తి డీఎస్పీ ఆనంద్ రెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా ఎస్పీ రక్షిత కె. మూర్తి ఆదేశాల మేరకు డీఎస్పీ ఆనంద రెడ్డి ఆద్వర్యంలో పెబ్బేరు పోలీస్ స్టేషన్ పరిధిలోని కొర్రం తోట కాలనీ, జెడ్ పి హెచ్ స్కూల్ ఏరియాలో 68 మంది పోలీస్ సిబ్బంది తో ఉదయం 6 నుంచి 8 గంటల వరకు కమ్యూనిటీ కాంటాక్టు ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ స్థానిక ప్రజలతో మట్లాడుతూ ప్రజల రక్షణ గురించి ప్రజల లో భద్రతాభావం సెన్స్ ఆఫ్ సెక్యూరిటీ కల్పించడంతో పాటు ప్రజల సమస్యలు నేరుగా తెలుసుకొనే అవకాశం ఉంటుందని ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. పట్టణ, గ్రామంలో, కాలనీలో ఎవరైనా కొత్త వ్యక్తులు గాని నేరస్తులు కానీ వచ్చి షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయం కూడా తెలుస్తుందని, నేర రహిత గ్రామలుగా చేయలనే జిల్లా ఎస్పీ గారి ఉద్దేశ్యం తోనే ఈ యొక్క కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా మాదక ద్రవ్యాలను, గంజాయి వంటి మత్తు పదార్థాలను, పేలుడు పదార్థాల కొరకు విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పెబ్బేర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి పేపర్లు లేని, సరైన నంబర్ ప్లేట్స్ లేని 57 వాహనాలు సీజ్ చేశారు. ఎవరైనా అనుమానస్పదంగా తిరుగుతూ వుంటే వెంటనే పోలీసుల కు ఫోన్ చేయాలని లేదా డయల్ 100 కాల్ కు ఫోన్ చేసినాచో వెంటనే చర్యలు చేపడతాం అన్నారు. తనిఖీలు నిర్వహించడం వలన నేరాల రేటు తగ్గుముఖం పట్టడం తో పాటు ప్రజలకు మరింత రక్షణ కల్పించవచ్చని తెలిపినారు. ఈ యొక్క కార్యక్రమాన్ని తరుచుగా నిర్వహిస్తామని తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాలు అయిన గాంజా, గుడుంబా రవాణా ,విక్రయాలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రస్తుత రోజుల్లో సైబర్ నేరాల సంఖ్య ఎక్కువైందని వీటి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ప్రతి ఒక్క కాలనీలలో సీసీ కెమెరాలు అమర్చుకోవాలని డీఎస్పీ సూచించారు. ఈ కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం కి సహకరించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తకోట ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస రెడ్డి, ఆత్మకూరు ఇన్‌స్పెక్టర్ శ్రీ రత్నం, కొత్తకోట సర్కిల్ ఎస్సైలు, హెడ్ కానిస్టేబుల్,కానిస్టేబుల్ , హోమ్ గార్డ్స్ పాల్గొన్నారు.

'సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు '

వనపర్తి : వసతి గృహ సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం వస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా బీసీ అభివృద్ధి అధికారి బీరం సుబ్బారెడ్డి అన్నారు. మంగళవారం ఉదయం పెబ్బేరు మండల కేంద్రంలోని ప్రభుత్వ బీసీ బాలుర వసతి గృహాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. వసతి గృహంలోని పరిసరాలు వంటగది మరుగుదొడ్లను పరిశీలించి అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు వండిన ఆహార పదార్థాలను పరిశీలించి రుచి చూశారు. అనంతరం విద్యార్థుల చేత ప్రార్థన చేయించి విద్యార్థులకు స్వయంగా అన్నం వడ్డించారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారంగా రుచికరమైన నాణ్యమైన వేడి వేడి భోజనం అందించాలని వంటగది పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి. వసతి గృహ సిబ్బంది సమయపాలన పాటిస్తూ విధులు నిర్వహించాలని, వసతి గృహ సంక్షేమ అధికారి స్థానికంగా ఉండాలని ఆదేశించారు. అధికారులకు సమాచారం ఇవ్వకుండా విధులకు గైరాజర్ అయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు వసతి గృహంలో ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా నా దృష్టికి తీసుకురావాలన్నారు. వాటిపై ఉన్నతాధికారులకు తెలియజేసి తగు చర్యలు తీసుకుంటామని అన్నారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ వసతి గృహ ఆవరణ పరిసర ప్రాంతాల్లో నిరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని భోజనానికి ముందు మలవిసర్జన తర్వాత చేతులు శుభ్రంగా కడుకోవాలని సూచించారు సీజనల్ వ్యాధులు ప్రభుల్లే అవకాశం ఉన్నందున విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.

గడపగడపకు కాంగ్రెస్

నవతెలంగాణ - పెబ్బేరు

గడపగడపకు కాంగ్రెస్ పార్టీ అనే కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ చేపట్టింది. మంగళవారం పెబ్బేరు మండలంలోని బునాదిపూర్, కొత్త సూగూర్, పాత సుగుర్ గ్రామాలలో కాంగ్రెస్ బృందం పర్యటించింది. నియోజకవర్గ నేత మేఘారెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు శివసేనారెడ్డి, జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ తదితరులు ప్రజలకు కాంగ్రెస్ పార్టీ విధానాలను ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వెంకటేష్ సాగర్, సురేందర్ గౌడ్, వెంకట రాములు, సత్యనారాయణ, నరసింహ నాయుడు, ఉపేందర్ గౌడ్, నరేందర్, రాముడు, మహదేవుడు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

వీపనగండ్ల : మండల పరిధిలోని గోవర్ధనగిరి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన వెంటనే చేపట్టే కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డాక్టర్ , గోదాల బీరయ్య యాదవ్ మాజీ, మండల రైతు బంధు అధ్యక్షులు ఎత్తం కృష్ణయ్య యాదవ్, వల్లభాపురం నారాయణరెడ్డి, ఎంపీటీసీల ఫోరం సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఇంద్రకంటి వెంకటేష్ మాట్లాడుతూ రైతులకు రెండు లక్షల రుణమాఫీ 500 కు సిలిండర్ ఎస్సీ ఎస్సీ ఎస్టీలకు 18శాతం రిజర్వేషన్, ఎస్సీ ఎస్సీ ఎస్టీలకు 12 లక్ష రుణం రుణం నిర్మించుకున్న వారికి నిర్మించుకున్న వారికి ఐదు లక్షలు అమలు అమలు చేయడం జరుగు తుందన్నారు కార్యక్రమంలో మాజీ పానగల్ సింగల్ విండో చైర్మన్ బాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు వెంకటరెడ్డి సుదర్శన్ రెడ్డి, రఘునాథ్ రెడ్డి జగదీశ్వర్ రెడ్డి, వెంకటేష్ ,నక్క విష్ణు, సుబ్రహ్మణ్యం వెంకటస్వామి పెంటయ్య పాల్గొన్నారు

గడపగడపకు సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే

నవతెలంగాణ - ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలో సోమ వారం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో వికలాంగులకు 3016 నుంచి 4016 రూపాయలకు పెంచిన పెన్షన్ ప్రిసైడింగ్ కాపీలను ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి వికలాంగులకు పంపిణీ చేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెల ంగాణ ప్రభుత్వం కడప గడపకు వివిధ సంక్షేమ పథకాలు అందిస్తున్నదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని మొత్తం 758 లబ్దిదారుల వికలాంగులకు ప్రెసిడెంట్ కాపీలు



అందజేయడం జరిగింది .ఈ కార్యక్ర మంలో రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్ రజిని సాయి చంద్ ,ఎంపీపీ బంగారు శ్రీనివాసులు , వైస్ ఎం.పి.పి కోటేశ్వర్ మున్సిపల్ చైర్మన్ గాయత్రి రవికుమార్, వైస్ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి, కమీషనర్ నాగరాజు, మున్సిపల్ కౌన్సిలర్లు ,కోఆప్షన్ సభ్యులు మండల పరిధిలోని ఎంపి టిసిలు, సర్పంచులు, వికలాంగులు పాల్గొన్నారు.

అమరచింతలో.. అమరచింత పట్టణంలో జరిగిన కార్యక్రమంలో వికలాంగులకు మండల పరిధిలోని 233 ప్రొసీడింగ్ కాపీలు ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి వికలాంగులకు అందజేశారు.ఇట్టి కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రజిని సాయి చంద్, మునిసిపల్ చైర్మన్ మంగమ్మ నాగభూషణం గౌడ్, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమేష్, పట్టణ అధ్యక్షులు నరసింహులు గౌడ్, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు ఏపీ రాజేందర్, కౌన్సిలర్లు, మండల పరిధిలోని సర్పంచులు,,జడ్పిటిసిలు, అధికారులు,పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకాలు...

నవతెలంగాణ - మదనాపురం

తెలంగాణ రాష్ట్రంలోని దళిత,గిరిజనుల అభివృద్ధికి కాంగ్రెస్ అండగా ఉంటుందని మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు జి. మధుసూధన్ రెడ్డి అన్నారు.మదనాపురం మండల కేంద్రంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకాలు నిర్వహించి మాట్లాడారు.చేవెళ్ల బహిరంగ సభలో పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి హరిజన,గిరిజన ప్రజలకు డిక్లరేషన్లను ప్రకటించారన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే 18శాతం రిజర్వేషన్లను చేపడుతుందన్నారు.ఎస్సీ,ఎస్టీ ప్రజలకు 12లక్షల రూపాయలను జీవనోపాధి కోసం ఇస్తుందన్నారు.అనంతరం ఆయా గ్రామాల్లోని ఇతర పార్టీల శ్రేణులు కాంగ్రెస్ పార్టీలో జీఎంఆర్ సమక్షంలో చేరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు నాగన్న, నాయకులు ఖాజా మైనద్దిన్,జగదీష్, సాయిలు, వేమన్న,బాలస్వామి,విమలన్న, బషీర్, తదితరులు పాల్గొన్నారు.

జైపాల్ యాదవ్ వద్దు..
కసిరెడ్డి నారాయణరెడ్డి కావాలి..



నవతెలంగాణ -కల్వకుర్తి టౌన్

కల్వకుర్తి నియోజకవర్గం జైపాల్ యాదవ్ రోజురోజుకు ధిక్కారస్వరాలు పెరిగిపోతున్నాయి. జైపాల్ యాదవ్ కు ఇచ్చిన టికెట్ వెంటనే రద్దుచేసి ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డికి టికెట్ ఇవ్వాలని అధికారపాటికి చెందిన మెజార్టీ నాయకులు డిమాండ్ చేస్తున్నారు. మొన్న మాడుగుల మండల కేంద్రంలో నాగర్ కర్నూల్ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీ మీడియా సమావేశంలో జైపాల్ యాదవ్ కు ఇచ్చిన టికెట్టు వెంటనే రద్దు చేయాలని లేని పక్షంలో పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. మంగళవారం తలకొండపల్లి మండల కేంద్రంలో స్థానిక ప్రజా ప్రతినిధులతో పాటు కసిరెడ్డి నారాయణరెడ్డి వర్గీయులు సమావేశమయ్యారు. ఈ సమావేశానికి మండలంలోని అన్ని గ్రామాల నుంచి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. జైపాల్ యాదవ్ కు టికెట్ ఇవ్వడం వల్ల పార్టీకి పెద్ద నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని నాయకులు అన్నారు. ఆయన టికెట్టు వెంటనే రద్దు చేసి కసిరెడ్డి నారాయణరెడ్డి కి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అధికార పార్టీకి చెందిన నాయకులు జైపాల్ యాదవ్ కు వ్యతిరేకంగా పావులు కదుపుతున్నారు. నియోజకవర్గంలో ఎన్నికల నాటికి ఎలాంటి పరిస్థితులు చోటు చేసుకుంటాయో వేచి చూడాలి..

పాఠశాలకు క్రీడా సామగ్రి వితరణ



నవతెలంగాణ - అచ్చంపేట రూరల్

క్లాస్మేట్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా దాతల సహకారంతో ప్రాథమికోన్నత పాఠశాల, అచ్చంపేటకు క్రీడా సామాగ్రినీ మండల విద్యాధికారి రామారావు చేతుల మీదుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామచంద్రంకు అందజేయడం జరిగినదని క్లాస్మేట్ క్లబ్ అధ్యక్షులు గోపాల్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి రామారావు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, శారీరక ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయని, విద్యార్థులు క్రీడలపై శ్రద్ధ వహించాలని, ప్రతిరోజు కచ్చితంగా ఆటలు ఆడే అలవాటు చేసుకోవడంతో విద్య పట్ల మక్కువ పెరుగుతుందని అన్నారు. అదేవిధంగా క్లాస్మేట్ క్లబ్ చేస్తున్న సేవా కార్యక్రమాలను, సహకరించిన దాతలను అభినందించారు. దాతలు క్లాస్మేట్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు వాస రాఘవేందర్, పూర్వ విద్యార్థులు, అచ్చంపేట వాస్తవ్యులు లగిసెట్టి దివ్య ప్రశాంత్లను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాకార్యదర్శి పోలిశెట్టి నరేష్ ,జిల్లా ప్రతినిధులు శివ శ్రీనివాస్ , కవిత, పాఠశాల ఉపాధ్యాయులు సాధన, జానకమ్మ, నర్సింహ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకాలు...

మదనాపురం : తెలంగాణ రాష్ట్రంలోని దళిత,గిరిజనుల అభివృద్ధికి కాంగ్రెస్ అండగా ఉంటుందని టిపిసిసి ప్రధాన కార్యదర్శి కాటం ప్రదీప్ కుమార్ గౌడ్ అన్నారు.కొత్తకోట మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకాలు చేశారు.ఈ సందర్భంగా ప్రదీప్ కుమార్ గౌడ్ మాట్లాడారు.చేవెళ్ల బహిరంగ సభలో పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి హరిజన,గిరిజన ప్రజలకు డిక్లరేషన్లను ప్రకటించారన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే 18శాతం రిజర్వేషన్లను చేపడుతుందన్నారు.ఎస్సీ,ఎస్టీ ప్రజలకు 12లక్షల రూపాయలను జీవనోపాధి కోసం ఆర్థికంగా ఇస్తుందన్నారు.గతంలో పేద ప్రజలకు కాంగ్రెస్ ఇచ్చిన భూములను బిఆర్ఎస్ అక్రమంగా లాక్కొని రియల్ వ్యాపారాలను కొనసాగిస్తుందన్నారు. .కార్యక్రమంలో నాయకులు అక్బర్,మహేష్,చందు గౌడ్,అక్కి రాఘవేంద్ర, ప్రవీణ్,అంజద్,వడ్డే కృష్ణ, రవీందర్ రెడ్డి,శివుడు,అక్కి జనార్దన్,జానకిరామ్ తదితరులు పాల్గొన్నారు.

కరాటే చాంపియన్‌షిప్‌కు
మాస్టర్ మైండ్స్ విద్యార్థులు ఎంపిక

నవతెలంగాణ పెబ్బేరు

సెప్టెంబర్ 9 ,10 వ తేదీలలో కేరళలోని త్రివేండ్రంలో సౌత్ ఇండియా కరాటే ఛాంపియన్షిప్ (కియా) పోటీలు జరగనున్నాయి. ఈ పోటీలకు వనపర్తి జిల్లా నుండి పెబ్బేరులోని మాస్టర్ మైండ్స్ స్కూల్ విద్యార్థులు ట్వింకిల్ రెడ్డి, చందన, నాగ జయశ్రీ ఎంపికయ్యారు. వీరిని పాఠశాల డైరెక్టర్ ఈ. రంగారెడ్డి సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం కరాటే మాస్టర్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీలోకి చేరికలు

నవతెలంగాణ -రేవల్లి

గోపాల్ పేట్ మండలం ఏదుల గ్రామానికి చెందిన కాంగ్రెస్,బీజేపీ,బీఎస్పీ పార్టీల నుండి కొంతమంది కార్యకర్తలు మంగళవారం వనపర్తి నియోజకవర్గ ఎన్నికల సమన్వాయ కర్త వంగూరు ప్రమోద్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలోకి చేరారు. 9 సంవత్సరాలలో బిఆర్ఎస్ పార్టీలో ఉన్న సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ద్వారా జరిగిన వనపర్తి నియోజకవర్గం అభివృద్ధిని చూసి బిఆరెస్ పార్టీలోకి చేరినమని కార్యకర్తలు తెలిపారు.

మృతుల కుటుంబాలకు మేఘారెడ్డి ఆర్థిక చేయూత

నవతెలంగాణ- పెబ్బేరు

పెబ్బేరు మండలంలోని పలు గ్రామాలలో మృతి చెందిన కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నేత టీ మేఘారెడ్డి ఆర్థిక సాయం అందించారు. మున్సిపల్ పరిధి చెలిమిల్లలో అనారోగ్యంతో మరణించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కంచె నరసింహ అనారోగ్యం కారణం చేత మరణించడం జరిగింది. విషయాన్ని స్థానిక నేతలు వనపర్తి నియోజకవర్గ నేత మేఘారెడ్డి దృష్టికి తీసుకు వెళ్లగా మానవతా దృక్పథంతో దహనసంస్కారాల నిమిత్తం? 5000/-(అయిదు వేలు)ఆర్థిక సహాయాన్ని మృతుని కుటుంబానికి పెబ్బేరు టౌన్ అధ్యక్షుడు కారుపాకుల వెంకట్ రాములు ఆధ్వర్యంలో అందచేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు సర్వేశ్,మాజీ డైరెక్టర్ రాములు,రాజగౌడ్,. రాములు,గోపి గౌడ్,సలీమ్, ,నవదల్ కృష్ణయ్య..అంజి,అశోక్ నాయుడు, జి.అంజి, పరుశరాం, హరి,సుధాకర్, రాజు,శాంతన్న తదితరులు పాల్గొన్నారు.



రేవల్లి : రేవల్లి మండలం బండరాయి పకుల గ్రామానికి చెందిన పసుపుల శేఖర్ (27) ఆరోగ్యం తో ఈనెల 26న మరణించారు. విషయం తెలుసుకున్న మేఘారెడ్డి. కుటుంబ సభ్యులైన పార్వతమ్మకు 5000 రూపాయలు ఆర్థిక సాయం చేశారు. మేఘా రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, గోపాల, వెంకటయ్య, మిద్దె స్వామి, తలారి పెద్ద చంద్రయ్య, పి నారాయణ లు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ ఏఎన్ఎంల సమ్మెకు.. ఆశా వర్కర్స్ యూనియన్ మద్దతు



మహబూబ్‌నగర్ డెస్క్ : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న కాంట్రాక్టు ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని పాత కలెక్టర్ కార్యాలయం ముందు చేస్తున్న నిరవధిక సమ్మెకు ఆశా వర్కర్స్ యూనియన్ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. మంగళవారానికి సమ్మె 15వ రోజుకు చేరుకుంది. ప్రభుత్వం వెంటనే చర్చలు జరపాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రాష్ట్రవ్యాప్తంగా 5వేల మంది 16ఏండ్ల నుంచి కాంట్రాక్ట్ ఏఎన్ఎంలుగా గ్రామాల్లో పనిచేస్తున్న నేటికీ పర్మినెంట్ చేయకపోవడం చాలా దుర్మార్గమన్నారు. తక్షణమే కాంట్రాక్టు ఏఎన్ఎంలను పర్మినెంట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మెడికల్ అండ్ హెల్త్ రాష్ట్ర అధ్యక్షులు ఫస్యుద్దీన్, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నమ్మ, జయశ్రీ, లక్ష్మి, పార్వతి, జయమ్మ, సువర్ణ, సుగుణ, కృష్ణవేణి, పరిమళ, రాజేశ్వరి, కళావతి, సునీత, జలజ, జ్యోతి, అనురాధ, కళావతి, రాజేశ్వరి, స్వప్న, నరసమ్మ, సౌమ్య, రమ, నాగలక్ష్మి, వనజ, చంద్రకళ, అరుణ, సుజాత, హైమావతి, నిర్మల, సాలేహ, మంజుల, సుగుణ, పరిమళ, లక్ష్మీ శిరీష పాల్గొన్నారు.

ప్రజా ఆరోగ్యానికి పట్టుకొమ్మలుగా ఉన్న రెండో ఏఎన్ఎం పట్ల రాష్ట్ర ప్రభుత్వం కపట ప్రేమ చూపుతోందని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్ ఆరోపించారు. రెండో ఏఎన్ఎంలను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చూస్తూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న నిరవధిక సమ్మెలో భాగంగా నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో ని పాత కలెక్టరేట్ కార్యాలయం ముందు జరుగుతున్న రెండో ఏఎన్ఎంల నిరవధిక సమ్మె మంగళవారానికి 14వ రోజుకు చేరుకుంది. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి చిన్నపాగ శ్రీనివాసు, రెండో ఏఎన్ఎంలు జిల్లా అధ్యక్షురాలు ఎండి.పర్వీన్, హిమబిందు, భాగ్య, పర్మనెంట్, పార్వతమ్మ, ఇందిరా, సుందరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులకు పోడు పట్టాలు ఇవ్వాలి

బల్మూరు : గిరిజనులకు పోడు భూముల పట్టాలు ఇవ్వాలని బహుజన లెఫ్ట్ పార్టీ అచ్చంపేట ఇన్చార్జి ఎలిమినేటి శ్రీశైలం, బీఎల్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎంఎం.గౌడ్, గెంటల శ్రీరాములు డిమాండ్ చేశారు. మంగళవారం మండల పరిధిలోని అంబగిరి గ్రామంలో గిరిజనులను ఇంటింటికి తిరిగి పోడు భూముల పట్టాలను గురించి అడిగి తెలుసుకున్నారు. పోడు భూములకు పట్టాలు కొంతమందికి అందలేదని గిరిజన బందు రూ.10లక్షలు అందలేదన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం గిరిజన బందు పథకం ప్రవేశపెట్టి ఆదివాసులకు, బంజారా కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం గిరిజన పేదలకు భూములను పంచాలని పేదలకు బతుకు భరోసా ఇస్తూ పాసుబుక్ అందించి ఆదుకోవాలని కోరారు. అదేవిధంగా ఇండ్లు లేని నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణం కోసం రూ.15లక్షలు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం : టీడీపీ

అచ్చంపేట : తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని అచ్చంపేట టీడీపీ ఇంఛార్జి డాక్టర్ మోపతయ్య అన్నారు. మంగళవారం బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ టీడీపీ కార్యకర్తలతో కలిసి పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయం ముందు నిరసన చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నిరంజన్, రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటరమణ, టీడీపీ అచ్చంపేట అధ్యక్షుడు మల్లేష్, ఉప్పునుంతల మండల అధ్యక్షుడు కాశన్న, ఆంజనేయులు, విష్ణు, ఎండి.స్మైల్, పరమేష్, లక్పతి నాయక్, విజయ్, రాజన్న, అంజయ్య, యాదయ్య, అంజయ్య, బాలయ్య, పర్వతాలు, అశోక్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ దిష్టిబొమ్మ దహనం

తిమ్మాజిపేట : మండల కేంద్రంలో మంగళవారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఇప్పటిదాక మేము సహనంతో వున్నాం ఎమ్మెల్యే గురించి మరోసారి అనుచితంగా మాట్లాడితే ప్రతిస్పందన తీవ్రంగా ఉంటుందని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి, జడ్పీటీసీ దయాకర్ రెడ్డి, సంఘం మండల అధ్యక్షులు వేణుగోపాల్ గౌడ్, కో-ఆప్షన్ అబ్దుల్ రజాక్, మార్కెట్ డైరెక్టర్ కవిత, నాయకులు స్వామి, లింగ వెంకటేష్, రాజు, ప్రశాంత్, ఇబ్రహీం, శివ, మెకానిక్ శివ, హన్మంత్ పాల్గొన్నారు.

నూతన జీపీ భవన నిర్మాణానికి భూమిపూజ

కోడేరు : మండలంలోని నాగులపల్లితాండలో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి మంగళవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాండలోని విద్యుత్ సమస్యలను పరిష్కరించామని, తండాకు బీటీ రోడ్డు కూడా పూర్తి చేశామన్నారు. మిగతా బ్యాలెన్స్ రోడ్డు కూడా పూర్తి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. తండాలో ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరగా మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి, తండాకు సీఎంఆర్ఎఫ్, ఎల్వోసీలు అందచేసామని, నాగులపల్లి తండాకు సీఎంఆర్ఎఫ్ చెక్‌లు ఇచ్చామని తెలిపారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, బీఆర్ఎస్ నాయకులు, పాల్గొన్నారు.

వడ్డీతో సహా మాఫీ చేయాలి

తాడూరు : రైతులకు వడ్డీతో సహా మాఫీ చేయాలి దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు కొమ్ము భరత్ మంగళవారం తాడూర్ తహసిల్దార్ కార్యాలయం ముందు దళిత హక్కుల పోరాట సమితి అధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో డీహెచ్‌పీఎస్ నాయకులు రాముడు, కృష్ణ, వెంకటయ్య, లక్ష్మయ్య, బంగారయ్య, రామాంజనేయులు, బసవయ్య పరుశరాములు పాల్గొన్నారు.

ప్రజా సేవే నా లక్ష్యం ప్రజలే నా బలగం : ఎమ్మెల్యే

తెలకపల్లి : ప్రజాసేవే నా లక్ష్యం ప్రజలే నా బలగం అని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి అన్నారు. మంగళవారం పదేళ్ల ప్రజాప్రస్థానంలో భాగంగా మండలంలోని పెద్దపల్లి, గౌతమ్‌పల్లి, అనంతసాగర్, బండపల్లి గ్రామాలలో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు మహిళలు ప్రజలు మంగళ హారతులతో బోనాలతో బతుకమ్మలతో కోలాటాలతో ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ జక్క రఘునందన్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బైకానీ శ్రీనివాస్ యాదవ్, ఎంపీపీ కొమ్ము మధు, మండల అధ్యక్షులు ఈదుల నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మాధవరం హనుమంతరావు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

గిరిజన మహాసభలను జయప్రదం చేయండి

కొల్లాపూర్ : మండలంలో గల ఆర్అండ్‌బీ గెస్ట్ హౌస్‌లో తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఆదివాసి అధికార్ రాష్ట్రీయ మంచ్, జాతీయ నాలుగో మహాసభలు నమ్మక్కల్ మహారాష్ట్రలో సెప్టెంబర్ 19, 20, 21న జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని రాష్ట్ర అధ్యక్షులు గిరిజన సంఘం ఎంధర్మనాయక్ కోరారు. ఈ మహాసభలను గిరిజన మేధావులు, ప్రజాప్రతినిధులు, మహిళలు, విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయాలని మంగళవారం కరపత్రాన్ని విడుదల చేశారు. కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు సభావట్ అశోక్ నాయక్, సర్పంచ్ ఎస్.గోపి నాయక్, వెంగంపల్లి తండా కేతావత్ శంకర్ నాయక్, లచ్చిరామ్ నాయక్, సర్పంచ్ ఎర్రన్నబావి తండా, ఉపాధ్యాయ సంఘం నాయకులు కేతావత్ శంకర్ నాయక్, గిరిజన సంఘం మండల అధ్యక్షులు పాత్ల వత్ గోవిందు నాయక్, వి.గోపాల్ నాయక్, సిద్దు నాయక్ ఎం.దశరథ్ నాయక్ పాల్గొన్నారు.

స్టాఫ్, వర్కర్స్ ఫెడరేషన్ ప్రతిపాదనలు బుక్ ఆవిష్కరణ

కొల్లాపూర్ : కొల్లాపూర్ డిపో ముందు మంగళవారం ఆర్టీసీ కార్మికులచే ఆర్టీసీ కార్మికుల విలీనం-ఆంధ్రప్రదేశ్ అనుభవాలు-స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ప్రతిపాదనలు అనే బుక్ లెట్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డీపో ఎస్‌డబ్ల్యూఎఫ్ కార్యదర్శి మధుసూదన్ మాట్లాడుతూ తెలంగాణ ఆర్టీసీ కార్మికులకు రావలిసిన 2013 ఆర్‌పీఎస్ 50శాతం బాండ్ బకాయిలు, 2017 ఏప్రిల్ 1 నుంచి అమలు కావలసిన పేస్కెల్, 2021 ఏప్రిల్ 1 నుంచి రావాలిసిన పేస్కెల్ ఈ ఆర్థిక పరమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. మన పక్కన ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో విలీనం సందర్భంగా అనేక హక్కులను ఆ కార్మికులు కోల్పోయారు. ఆ తప్పిదం మన తెలంగాణ ఆర్టీసీలో జరగకూడదని, నిత్యం పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా కొత్త బస్‌ల సంఖ్య పెంచి, ఆర్టీసీ విస్తరణ పనులు అమలు, కొత్తగా వచ్చే విద్యుత్ బస్సులను ప్రభుత్వ సహకారంతో వాటిని తెలంగాణ ఆర్టీసీయే నడపాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్‌డబ్ల్యూఎఫ్ నాయకులు అంబేద్కర్, వెంకటేష్, తిరుపతయ్య, జె.వెంకటయ్య, కార్మికులు పాల్గొన్నారు.

ఘనంగా బోనాల పండుగ

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో ఈదమ్మ, పోచమ్మ బోనాల పండుగ సందర్భంగా మంగళవారం ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి సతీమణి మర్రి జమున రాణి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుంచి బోనం ఎత్తుకొని ఈదమ్మ దేవాలయం దగ్గర అమ్మవార్లకు బోనం సమర్పించారు. కార్యక్రమంలో ప్రజా ప్రతిని ధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : తెలంగాణ సాంస్కృతిక సాంప్రదాయాలకు ప్రతిక అయినా బోనాల పండుగను మండలంలోని పలు గ్రామాలలో మహిళలు బోనాలు ఎత్తుకొని బొడ్రాయి దగ్గర నుంచి బయలుదేరి పోచమ్మ గుడికి వెళ్లి గుడి చుట్టూ ప్రదక్షిణలు చేసి బోనాలు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కలు





తీర్చుకున్నారు. కార్యక్రమంలో భాగంగా పురుషులు పోతురాజుల వేషధరణతో పలు విన్యా సాలను చేసి చూపరులను ఆకట్టుకున్నారు. బోనాల పండుగను మండలంలోని పెద్దకర్పాముల, సాతాపూర్, దేవుని తిరుమలాపూర్, యాపట్ల, ఆదిరాల, చిన్న కారపాముల తదితర గ్రామాలలో గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలు పాల్గొని పండుగను ఘనంగా జరుపుకున్నారు.

ఆ ఐదుగురిలో.. కాంగ్రెస్ టిక్కెట్ దక్కేది ఎవరికో..?

- 14 నియోజకవర్గాలలో 56 మంది కాంగ్రెస్ నాయకుల దరఖాస్తులు

నవతెలంగాణ-కల్వకుర్తి

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసం ఆశావాదులు పెద్ద సంఖ్యలో దరఖాస్తులు చేసుకున్నారు. 14 నియోజకవర్గాలకు గాను 56 మంది ముఖ్య నాయకులు టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. కల్వకుర్తి నియోజకవర్గం నుంచి ఐదుగురు నాయకులు టికెట్ కోసం దరఖాస్తు చేసుకోగా వారిలో చివరకు పార్టీ టికెట్ ఎవరికీ దక్కుతుందో అనే చర్చ నియోజకవర్గంలో జోరుగా సాగుతుంది. మాజీ ఎమ్మెల్యే వంశీచంద్ రెడ్డితో పాటు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు కేబీఎన్.రెడ్డి, మైసిగండి శ్రీనివాస్ గౌడ్, రవి కాంత్ గౌడ్ అనే ముఖ్య నాయకులు టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. సర్వే ఆధారంగా గెలుపు



గుర్రాలకే పార్టీ టికెట్ కేటాయిస్తామని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఇప్పటికే ప్రకటించారు. పార్టీ అధిష్టానం పలు మార్లు నిర్వహించిన సర్వేలో మొదటి స్థానంలో ఎవరు ఉన్నారనేది అంతుచిక్కడం లేదు. పార్టీ టికెట్ కోసం సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఆయనకు టికెట్ ఇస్తే విజయం ఖాయం అంటూ ఆయన అనుచరులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. మాజీ ఎమ్మెల్యే వంశీ చంద్ర రెడ్డి ఎన్నికల బరిలో నిలుస్తారా..! లేదంటే మరో వ్యక్తికి పార్టీ టికెట్ ఇప్పిస్తారా అనే విషయం అంతుచిక్కడం లేదు. గతంలో ఆయన ఎమ్మెల్యేగా పోటీ చేసి మూడో స్థానంతో సరిపెట్టుకున్నారు. ఆ తర్వాత మహబూబ్ నగర్ పార్లమెంటు నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓటమి చెందారు. ఒకసారి ఎంపీగా పోటీ చేస్తారా లేదంటే ఎమ్మెల్యేగా ఎన్నికల బరిలో నిలుస్తారా అనే విషయం తెలియాల్సి ఉంది. చివరకు పార్టీ టికెట్ ఎవరిని వరిస్తుందో వేచి చూడాలి..!

ఆశా వర్కర్ల ఆందోళనలు

- ఫిక్స్‌డ్ వేతనం రూ.18వేలు ఇవ్వాలి
- ఎమ్మెల్యేల క్యాంపు కార్యాలయాల ఎదుట ధర్నాలు
- ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు
- హాజరైన సీఐటీయూ నాయకులు



అచ్చంపేట : ఆశా వర్కర్లకు రూ.18వేలు వేతనం ఇవ్వాలని, రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మంగళవారం అచ్చంపేటలో సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముట్టడించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా నాయకులు ఎస్.మల్లేష్ మాట్లాడుతూ ఆశా వర్కర్లచేత ప్రభుత్వం వేట్టిచాకిరి చేయించు కుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పారితోషికాలతో కడుపు నిండేదెలా..! ఆశా వర్కర్లకు ప్రమాద బీమా సౌకర్యం, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం వచ్చి 9ఏళ్ళు గడిచిపోతున్న కార్మికుల బతుకులు మారలేదన్నారు. అచ్చంపేట ఎమ్మార్వో కార్యాలయం నుంచి ర్యాలీగా బయలుదేరి క్యాంప్ ఆఫీస్ ముట్టడించారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజ్‌కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ ఆశ వర్కర్ల సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రి హరీష్ రావుల దృష్టికి తీసుకెళ్లి ఫిక్స్‌డ్ వేతనం ఇచ్చే విధంగా నా వంతు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి శంకర్ నాయక్, మహిళా సంఘం నాయకురాలు నిర్మలమ్మ, ఆశ వర్కర్ యూనియన్ నాయకురాలు రజిత, రోజా, ప్రమోదమ్మ, లక్ష్మి, నిర్మల, సునీత, విజయ, జయలక్ష్మి ఉన్నారు.

మహబూబ్‌నగర్ డెస్క్ : ఆశా వర్కర్లకు పిక్స్‌డ్ వేతనం రూ.18వేలు ఇవ్వక పోతే సెప్టెంబర్ 11న ప్రగతి భవన్‌ను ముట్టడిస్తామని ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నమ్మ అన్నారు. మంగళవారం ఆశ వర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం రూ.18 వేలు ఇవ్వాలని, అదేవిధంగా ఈఎస్ఐ, పీఎఫ్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడించారు. అనంతరం ఆశావర్కర్ల ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆశావర్కర్లకు అండగా ఉంటామని, మీ సమస్యలను ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీష్ రావుల దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వర్ధన్



పర్వతాలు, జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య, జిల్లా కోశాధికారి కొంపల్లి అశోక్, యూనియన్ జిల్లా నాయకురాళ్లు జయశ్రీ, లక్ష్మి, అమీనా, చంద్రకళ, కృష్ణవేణి, సువర్ణ, భాగ్య, అలివేల, వెంకటమ్మ, పార్వతమ్మ, రేణుక, కృష్ణవేణి, మానస, కమరున్నీసా, జయమ్మ, లక్ష్మి, పార్వతి పాల్గొన్నారు.

కల్వకుర్తి టౌన్ : ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ఆశా వర్కర్లు ముట్టడించారు. దాదాపు గంటకు పైగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట బైఠాయించి సమస్యలు పరిష్కరించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు మాట్లాడుతూ పరిష్కరించాలని నిరసన తెలుపుతున్నప్పటికీ అధికారులు కానీ, ప్రజా ప్రతినిధులు కానీ పట్టించుకోవడంలేదని ఆయన వారి సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

కొల్లాపూర్ : ఆశా వర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం రూ.18 వేలు ఇచ్చి, పెండింగ్‌లో ఉన్న 4నెలల పారితోషికాలు వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు డిఈశ్వర్, ఆశ వర్కర్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కళావతి అన్నారు. మంగళవారం ఆశ వర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం రూ.18 వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో కొల్లాపూర్ ప్రభుత్వ హాస్పిటల్ నుండి పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించి ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే పీఏ గిరికి డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఆశా వర్కర్లు జిల్లా నాయకురాలు శ్రీదేవి, శివలీల, గౌరమ్మ, అన్నపూర్ణ, భాగ్యలక్ష్మి, నిర్మల, మమత, వెంకటమ్మ, రాణి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

వంగూరు : ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.18వేలు చెల్లించాలని మంగళవారం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముట్టడించడానికి వంగూరు మండల ఆశ వర్కర్లు వెళ్లారని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బండపల్లి బాలస్వామి తెలిపారు. ముట్టడికి వెళ్లిన వారిలో వెంకటమ్మ, నిర్మల, చంద్రకళ, సూర్యకళ, సైదమ్మ, సుమతి, తిరుపతమ్మ, సైదమ్మ, వసంత, హైమావతి, ఉమాదేవి ఉన్నారు.





మహారాష్ట్ర బ్యాంక్ ప్రారంభం




మహబూబ్‌నగర్ డెస్క్ : నాగర్‌కర్నూల్ పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఏర్పాటు చేసిన మహారాష్ట్ర బ్యాంక్‌ను లీడ్ బ్యాంక్ మేనేజర్ బ్యాంక్ అధికా రులతో కలిసి మంగళవారం జ్యోతి ప్రజ్వలన చేసి జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ ప్రారంభించారు. అనంతరం బ్యాంకును సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మహారాష్ట్ర బ్యాంకు కార్యకలాపాలు మరింతగా విస్తరింపజేసి ప్రజలకు విస్తృత సేవలు అందించాలని కోరారు. అలాగే ప్రభుత్వ పథకాలలో అర్హులైన వారికి రుణా ప్రక్రియను వేగవంతం చేసి నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంకు మేనేజర్ కౌశల్ కిషోర్ పాండే స మహారాష్ట్ర బ్యాంకు జోనల్ మేనేజర్ శుశాంత్ కుమార్ గుప్తా, మహారాష్ట్ర బ్యాంక్ మేనేజర్ ఎస్ రాకేష్ బ్యాంక్ సిబ్బంది పరమేష్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

23మందికి కారుణ్య నియామక పత్రాలు

మహబూబ్‌నగర్ డెస్క్ : నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీరాజ్ శాఖకు సంబంధించి 23మందికి కారుణ్య నియామక పత్రాలను జడ్పీ చైర్పర్సన్ శాంతకుమారి రవీందర్ చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో జెడ్పి సీఈవో ఉషా, పంచాయతీరాజ్ మినిస్ట్రీస్ అధ్యక్షులు రేవతి రెడ్డి, జిల్లా పరిషత్ సూపర్డెంట్ యూసుఫ్, శ్రీనివాస, గణేష్, జిల్లా పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

బీసీలకు బీసీబంధు : ఎమ్మెల్యే



కోడేరు : మండల కేంద్రంలోని రైతు వేదిక దగ్గర 37మంది లబ్దిదారు లకు బీసీబంధు పథకం ద్వారా మంజూరు అయిన లక్ష రూపాయల చెక్కులను మంగళ వారం ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సబ్బండ వర్గాల అభివృద్దే ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యమన్నారు. కులవృత్తులను నమ్ముకున్న వారికి బీఆర్ఎస్ ప్రభుత్వం కొండంత అండగా నిలుస్తున్నదన్నారు. కుల వృత్తిదారులను ఆదుకోవాలన్న లక్ష్యంతో ఆర్థికసాయాన్ని అందిస్తున్నామన్నారు. రూ.లక్ష సాయం నిరంతరంగా కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దూరెడ్డి రఘువర్ధన్ రెడ్డి, ఎంపీపీ కొండ రాధా సుధాకర్ రెడ్డి, మండల అధ్యక్షుడు రాజశేఖర్ గౌడ్, సర్పంచ్ వెంకట స్వామి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు జగదీశ్వరరావు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

నీటి శుద్ధి కేంద్రం ప్రారంభం

కల్వకుర్తి : మున్సిపాలిటీ పరిధిలోని శ్రీరామ్ నగర్ గ్రామంలో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నీటిశుద్ధి కేంద్రాన్ని ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మంగళవారం ప్రారంభించారు. గతంలో గ్రామంలో పర్యటించిన సందర్భంలో గ్రామస్తులు నీటిశుద్ధి కేంద్రం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేయగా ఆయన వెంటనే స్పందించి ఫౌండేషన్ ద్వారా సొంత నిధులు ఖర్చు చేసి నీటిశుద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గం గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఎన్ని అడ్డంకులు ఎవరైనా వెనకడుగు వేయకుండా ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతానని చెప్పారు. కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

యువత ధ్యాన్ చంద్‌ను స్ఫూర్తిగా తీసుకావాలి : కలెక్టర్



మహబూబ్‌నగర్ డెస్క్ : క్రీడలలో యువత హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్ చంద్‌ను స్ఫూర్తిగా తీసుకావాలని కలెక్టర్ ఉదయ్‌కుమార్ తెలిపారు. మంగళవారం మేజర్ ధ్యాన్ చంద్ 118వ జయంతిని పురస్కరించుకొని జిల్లా క్రీడల శాఖ ఆధ్వర్యంలో జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు స్థానిక బాలుర జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం యువతను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు క్రీడల్లో పాల్గొనటం చాలా ముఖ్యమన్నారు. ఏ విద్యార్థి అయిన వందశాతం మార్కులు సంపాదించినంత మాత్రాన జీవితంలో విజయం సాధిస్తారని అనుకోలేమన్నారు. అదే ఒక సబ్జెక్టుపై నిష్ణాతుడు అయిన వారు అందులో విజయం సాధిస్తాడని అనుకోవచ్చు. కానీ యాటిట్యూడ్ ఉన్న వారు ఒకసారి ఓటమి చెందినా దానిని సవాలుగా తీసుకొని తిరిగి పోరాటం చేసే వాడే క్రీడాకారుడని వారు జీవితంలో ఖచ్చితంగా విజయం సాధిస్తారన్నారు. క్రీడా దినోత్సవ ఏర్పాట్లు గత రెండు, మూడు నెలల నుండి ప్రారంభమయ్యాయన్నారు. ఇప్పటికే గ్రామ స్థాయిలో క్రీడలు నిర్వహించి జిల్లా, రాష్ట్ర స్థాయికి పంపించామని తెలిపారు. కొంతమందికి కనీస వ్యాయామం, శారీరక శ్రమ లేకపోవడం వల్ల అనేక అనారోగ్యాలకు గురవుతారని, దీనిని అధిగమించడానికి ప్రతి ఒక్కరూ ప్రతిరోజూ కనీస వ్యాయామం చేయాలన్నారు. తనకు ఇష్టమైన క్రీడల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. అనంతరం క్రీడల్లో రాణించిన క్రీడాకారులకు బహుమతులను ప్రదానం చేశారు. నాగర్‌కర్నూలు ఆర్డీవో వెంకట్ రెడ్డి క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని క్రీడలతో పాటు ఓటు ప్రాధాన్యత, ఓటు నమోదుపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. 18 సంవత్సరాల వయస్సు కలిగిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకునే విధంగా ప్రచారం చేయాలన్నారు. నిష్పక్షపాత ఓటింగ్ కొరకు తల్లిదండ్రులకు ఒట్టు



వేయించుకోవాలని, ఓటు తప్పకుండా వేయడమే కాకుండా ఇలాంటి ప్రలోభాలకు గురికాకుండా తనకు ఇష్టం వచ్చినవారికి మాత్రమే ఓటు వేసే విధంగా ఒట్టు వేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ కనీస వ్యాయామం చేయాలని, క్రీడల్లో పాల్గొనాలని సూచించారు. ఎన్నికల స్వీప్ నోడల్ అధికారి రామ్మోహన్ రావు ఓటు నమోదు కార్యక్రమంపై అవగాహన కల్పించారు. జిల్లా యువజన క్రీడాకారుల శాఖ అధికారి సీతారాం, ఇంటర్మీడియట్ నోడల్ అధికారి వెంకటరమణ, ఆయా కళాశాలల ప్రిన్సిపాల్, పీఈటీలు, విద్యార్థులు పాల్గొన్నారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా మంగళవారం నాగర్‌కర్నూల్‌లో జిల్లా తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో మేజర్ ధ్యాన్ చందు జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించి, తైక్వాండో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో తైక్వాం డో సెక్రెటరీ మాస్టర్ రవికుమార్, జిల్లా తైక్వాండో ట్రెజరర్ మాస్టర్ స్వాతి, వెంకటస్వామి, విద్యార్థులు పాల్గొన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్ద ముద్దునూరులో జాతీయ క్రీడ దినోత్సవం సందర్భంగా పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం జిల్లా ఎస్‌జీఎఫ్ సెక్రటరీ పాండు, మాజీ సెక్రెటరీ వెంకటయ్యలు పాఠశాల నుండి రాష్ట్రస్థాయికి ఎంపికైన టి.శ్రీవాణి, సింధుజ, శిరీష రాము, అరుణ్ కుమార్‌లను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో వ్యాయామ,



విద్య ఉపాధ్యాయులు సామ రమేష్, లక్ష్మీపతి, గుడిపల్లి భాస్కర్, పెద్ద ముద్దునూరు యూత్ సభ్యులు కొండల్, పాఠశాల సిబ్బంది మోహనా చారి, జగన్ పాల్గొన్నారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ హై స్కూల్ గ్రౌండ్‌లో క్లాస్‌మేట్ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు వారిని ప్రోత్సహించిన వ్యాయామ ఉపాధ్యాయులను సన్మానించి, క్రీడా సామాగ్రిని పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్లబ్ ఫౌండర్ వాస రాఘవేందర్, పోల శ్రీనివాసులు, క్లబ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రసాద్ గౌడ్, రమేశ్‌జి, వెంకటయ్య, మల్లేష్‌జి, రామన్ గౌడ్ పాల్గొన్నారు.

అచ్చంపేట రూరల్ : అచ్చంపేట పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశుమందిర్ పాఠశాలలో మంగళవారం విశ్వ విఖ్యాత హాకీ క్రీడాకారుడు ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా పాఠశాలలో (క్రీడా దీవాస్) జాతీయ క్రీడా దినోత్సవం ఘనంగా నిర్వహించినట్లు వైస్ ప్రిన్సిపల్ మంతటి క్రాంతి కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులకు క్రీడా పోటీలను పాఠశాల కోశాధికారి కోట భాస్కర్ జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో ఇందిరమ్మ, గౌసియా, స్వప్న, కృష్ణవేణి పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

- సీనియర్ సివిల్ జడ్జి సబిత

నవతెలంగాణ - తెలకపల్లి

విద్యార్థి, విద్యార్థినులు తమ లక్ష్యాలను చేదించుటలో చట్టాలపై అవగాహన కలిగి ఉంటూ విజ్ఞానాన్ని పెంచుకోవాలని నాగర్ కర్నూల్ జిల్లా సీనియర్ సివిల్ జడ్జి సబిత తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో ప్రిన్సిపల్ సాయిలత అధ్యక్షతన న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు ఈ న్యాయవిజ్ఞాన సదస్సుకు ముఖ్య అతిథిగా పాల్గొని వారు మాట్లాడుతూ చట్టము ప్రతి ఒక్కరి హక్కు అని మానవ మనుగడలో ప్రతి నిత్యం చట్టాలతో ముడిపడి ఉన్నదని సమాజంలో జరుగుతున్న అన్యాలు, అక్రమాలు,అరాచకాల నుండి భారత రాజ్యాంగంలో పొందుపరిచిన చట్టాలే మనకు రక్షణ కల్పించి కాపాడుతున్నవని అన్నారు. 14-18



సంవత్సరాల మధ్య విద్యార్థి దశలోని పిల్లలు మాకు అన్ని తెలుసు అనే భావనలో ఉంటారు కాని నిజాన్ని గ్రహించక సినిమాలలో చూపించే సన్నివేశాలకు ఆకర్షితులవుతారని సినిమా జీవితం వేరు నిజ జీవితం వేరు కనుక తల్లి, తండ్రి , ఉపాధ్యాయులు చెప్పిన నిజాన్ని గ్రహించాలి, చదువుతో పాటు మంచి ప్రవర్తన కలిగి జీవిత లక్షాన్ని సాదించాలని అన్నారు. ముఖ్యంగా విద్యార్థినులు, మహిళలు ప్రయాణాలు చేస్తున్న సమయంలోగాని, నివాసముంటున్న పరిసర ప్రాంతాలలో అగహిత్యాలకు పాల్పడే వారిని పసిగట్టి వెంటనే పోలీస్ స్టేషన్ 100 నెంబర్ కు ఫోన్ చేసి ప్రమాదాల నుండి రక్షణ పొందాలని సూచించారు. ఈ న్యాయ విజ్ఞాన సదస్సులో విద్యార్థినులకు ఫోక్సో చట్టం, వినియోగదారి హక్కు చట్టం, సమాచార హక్కు తట్టం ,సమాన పనికి %-- % సమాన వేతనం చట్టాలతో పాటు వివిధ చట్టాలపై అవగాహనా కల్పిస్తూ సమాజంలో గౌరవాన్ని, గుర్తింపును ప్రసాదించే చదువునే ఆయుధంగా భావించి విద్యార్థులు తమ



కర్తవ్యాన్ని నిర్వర్తించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి ఏ ప్రవీణ్, రెండవ జడ్జి మౌనిక, పీ.పీ. భవాని, న్యాయవాదులు మధుసూదన రావు, శ్యాం ప్రసాద్ రావు, రామచంద్రయ్య, ఆర్య, శ్రీరామ్, ఎస్ ఆర్ సత్యనారయ, కోర్టు సిబ్బంది కేశవరెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ సాయిలత, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

టూరీజం పార్క్‌ను అందంగా తీర్చిదిద్దాలి

– కలెక్టర్ వల్లూరు క్రాంతి



ధరూర్ : జూరాల ప్రాజెక్టు సందర్శనకు వచ్చే పర్యాటకులకు టూరీజం పార్క్‌ను అందంగా తీర్చి దిద్దాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులను ఆదేశించారు. మంగళ వారం రేవులపల్లి డ్యాం సమీపంలోని టూరీజం పార్క్ 70 ఎకరాలలో తెలంగాణ టూరీజం శాఖ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న టూరీజం పార్క్ పనులను మ్యాపు ద్వారా పరిశీలించారు. నక్షత్ర పార్క్, ఫుడ్ కోర్ట్, పార్కింగ్, చిల్డ్రన్స్ పార్క్, అవెన్యూ ప్లాంటేషన్, కాంపౌండ్ వాల్ , సైన్స్ పార్క్ , బెంచీలు, లాన్ , ఫ్లోరింగ్ , పెయింటింగ్ ఇతర పనులపై కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అధికారులు మ్యాపు ప్రకారం కలెక్టర్కు వివరిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పీజేపీ డ్యాం పరిశీలించేందుకు వచ్చే పర్యాటకులకు అణువుగా టూరీజం పార్క్ఏర్పాటు చేయడం , అన్ని వసతులు అక్టోబర్ చివరి నాటికి పూర్తి చేయాలన్నారు. పార్కులో బెంచీలు అవెన్యూ ప్లాంటేషన్ ఇతర పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశిం చారు. ఈ కార్యక్రమంలో ఏఈ హనుమంతు రావు, నర్సిరెడ్డి కాంట్రాక్టర్ ,ప్రతాపరెడ్డి, కళ్యాణ్ రెడ్డి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గొల్ల కురుమల అభివృద్ధే బీఆర్ఎస్ లక్ష్యం

- జిల్లా గ్రంథాలయ చైర్మన్ శాసం రామకృష్ణ



కోస్గి : గొల్ల కురుమల కుటుంబాలను ఆర్థికంగా ఎదిగేవిధంగా చేయడమే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యం అని నారాయణపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శాసం రామకృష్ణ అన్నారు. రెండవ విడత గొర్రెల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మున్సిపాలిటీ కేంద్రంలోని గొల్ల కురుమ యాదవులకు 12 యూనిట్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే రెండు మూడు రోజుల్లో సైతం మరో 24 యూనిట్‌ల గొర్రెలను పంపిణీ చేయనున్నామని అన్నారు. 20 గొర్రెలు, ఒక్క పొట్టేలు కలిపి ఒక యూనిట్ గా అందించనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ భీమ్‌రెడ్డి, మున్సిపాలిటీ అధ్యక్షులు మేకల రాజేష్, యాదవ సంఘం అధ్యక్షులు అల్లాపురం నర్సింలు, కౌన్సిలర్ జనార్దన్, పశు వైద్యాధికారిని విజయలక్ష్మి, శ్రీనివాస్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయం


– డీసీఆర్‌బీడీ ఎస్పీ వెంకటేశ్వరరావు, కోస్గి సీఐ జనార్దన్



కోస్గి : రాబోయే ఎన్నికలు, గణేష్ ఉత్సవాల సందర్భంగా ప్రజలకు శాంతిభద్రతలు కల్పించడమే ప్రధాన ధ్యేయంగా పోలీసులు పనిచేస్తారని డీసీఆర్ బీడీ ఎస్పీ వెంకటేశ్వర్లు, కోస్గి సీఐ జనార్దన్ అన్నారు. నారాయణపేట జిల్లా ఎస్పీ వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు.. మంగళవారం మున్సిపాలిటీ కేంద్రంలోని రాపిడ్ యాక్షన్ (ఆర్ఏఎఫ్) ఫోర్స్, కోస్గి సర్కిల్ పోలీసులతో ఆధ్వర్యంలో ప్రజలకు భద్రత పై భరోసా కల్పించడానికి ఫ్లగ్ మార్చ్‌ను చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శివాజీ చౌక్ నుంచి ఫ్లాగ్ మార్చ్ ప్రారంభమై వివేకానంద చౌరస్తా, రామాలయం చౌరస్తా, అట్కర్ విధి,సయ్యద్ పహాడ్ , తెలుగు గల్లి, చిన్న మస్జిద్, మార్కెట్ ఏరియా నుంచి శాసం కాలనీ, బీసీ కాలనీ నుంచి పోలీస్ స్టేషన్ వరకు రూట్ మార్చ్ చేపట్టామని పేర్కొన్నారు. శాంతిభద్రతలు కాపాడటానికి నిరంతరం కృషి చేస్తున్నామని అందులో భాగంగా ముందస్తు భద్రత చర్యలు చేపడుతు న్నామ ని అందుకు ప్రజలు, ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో సీఐ జనార్దన్, ఆర్ఏఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ రాహుల్, సీఐ లు శ్రీకాంత్ రెడ్డి, రాబిన్ బాబు, సూరజ్, ఎస్సై లు శ్రీనివాసులు, నరేష్, శ్రీనయ్య, ఆర్ఏఎఫ్ , సర్కిల్ పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులను నియమించాలి

– పెద్దపొర్ల గ్రామస్తులు



ఊట్కూర్ : మండలంలోని పెద్దపొర్ల గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో 250 మంది విద్యార్థులకు గాను ముగ్గురు ఉపాధ్యా యులు ఉన్నారని, దీంతో విద్యార్థు లకు చదువు ఇబ్బందికరంగా మారిందని వెంటనే మరో ఇద్దరు ఉపాధ్యాయులను నియమించాలని కోరుతూ గ్రామస్తులు మంగళవారం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు మాట్లాడుతూ వారం రోజుల్లో మరో ఇద్దరు ఉపాధ్యాయులకు నియమించాలని , లేనిచో పాఠశాలకు తాళం వేసి విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు ,గ్రామస్తులు రోడ్డుపై నిరసన వ్యక్తం చేయనున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి తమ గ్రామ పాఠశాలకు మరో ఇద్దరు ఉపాధ్యాయులను నియమించాలని విజ్ఞప్తి చేశారు.

ఇసుక టిప్పర్ పట్టివేత

క్రిష్టా : రాష్ట్ర సరిహద్దు నుంచి కర్ణాటక రాష్ట్రంలోకి తరలిస్తున్నా ఇసుక టిపర్‌ను క్రిష్టా పోలీసులు పట్టుకున్నారు. మంగళవారం కృష్టా పోలీసులు కర్ణాటక వైపు వెళ్తున్న ఇసుక టిప్పరును పట్టుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు, కృష్ణ ఎస్సై విజయభాస్కర్‌ను వివరణ కోరగా ఇసుక టిప్పర్ చేగుంట వరకు పర్మిషన్ ఉందని, కేసు నమోదు చేయలేదని తెలిపారు.

పోగొట్టుకున్న పర్స్ రికవరీ..

నారాయణపేటటౌన్ : నారాయణపేట జిల్లా ఉట్కూరు మండలం పెద్దజట్రం గ్రామానికి చెందిన పొర్ల పద్మమ్మ భర్త బాలప్ప కుటుంబ సభ్యులు వైద్య నిమిత్తం ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి వచ్చి పాత బస్టాండ్ చిన్నపిల్లల ఆసుపత్రి దగ్గర టీ కొట్టులో టీ తాగడానికి వెళ్లి పర్సు అక్కడే మరిచి పోయారు. ఆస్పత్రికి వెళ్లి పర్సు చూసుకోగా లేకపోవడంతో టీ కొట్టు దగ్గర విచారించగా పర్సు లభించకపోవడంతో స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్సై విజయ్ కుమార్ ఆదేశాల మేరకు.. నారాయణపేట పోలీసులు శివ, రాము నారాయణపేట గవర్నమెంట్ చిల్డ్రన్ హాస్పిటల్ దగ్గరికి వెళ్లి సీసీ కెమెరాల ఆధారంగా చూడగా దామరగిద్దకు చెందిన నర్సప్పకు దొరికిందని ఆయన్ని గుర్తించి కౌన్సిలింగ్ ఇచ్చి బాధితురాలు పోగొట్టుకున్న పర్సు, అందులో ఉన్న రూ.6,200లను రికవరీ చేసి పొర్ల పద్మమ్మకు ఏఎస్ఐ బాలయ్య, పీసీలు శివ, రాము అందజేశారు. ఈ సందర్భంగా పొర్ల పద్మమ్మ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఎమ్మెల్యేపై అసంతృప్తి : బీఆర్ఎస్ నాయకులు

ఉండవల్లి : అలంపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అబ్రహం పై



ఎంపీటీసీలు సర్పంచులు కార్యకర్తలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వరన్న గౌడ్ , శంకర్ రెడ్డి అన్నారు. మంగళవారం అల్లంపూర్ చౌరస్తాలోని ఏ జి ఆర్ ఫంక్షన్ హాల్లో ముఖ్య నేతలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే టికెట్టు అబ్రహంకు కాకుండా ఎవరికి ఇచ్చిన ఆయన గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. నియోజవర్గ అభివృద్ధి కోసం ఆయన చేసిందేమి లేదని, అందరూ వ్యతిరేకతతో ఉన్నట్లు పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ టికెట్ విష యంలో మరోసారి ఆలోచించాలని, నియోజవర్గ ముఖ్య నాయకుల ఆలోచన విధానం తెలుసుకొని అభ్యర్థిని ప్రకటించాలని కోరారు. లేనిపక్షంలో స్థానిక ఎమ్మెల్యే అబ్రహం గెలుపు కోసం కృషి చేయరని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల సంఘం అధ్యక్షులు ఆత్మలింగారెడ్డి , కార్యకర్తలు పాల్గొన్నారు.


ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఎదుట ఆశా వర్కర్ల ధర్నా



నారాయణపేటటౌన్ : ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఆశా యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో నారాయణపేట నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు సీఐటీయూ జిల్లా నాయకులు బాల్‌రామ్, జోషి మద్దతు తెలిపి మాట్లాడుతూ పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలకు అనుగుణంగా ఆశా కార్యకర్తలకు ఫిక్స్ వేతనం రూ. 18వేలు చెల్లించాలని అన్నారు. ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కొరకు ఎమ్మెల్యే ఎస్ఆర్ రెడ్డి స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. పెండింగ్ పీ.ఆర్.సీ, ఎండీఏ, లెప్రసీ , ట్రైనింగ్ డబ్బులు వెంటనే చెల్లించాలన్నారు.టార్గెట్ల పేరుతో ఆశాలను మానసికంగా ఇబ్బందులకు గురిచేస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు. పీఫ్,ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని, రూ.25 లక్షల ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. వివిధ డిమాండ్లతో వినతి పత్రాన్ని కార్యాలయ కంప్యూటర్ ఆపరేటర్‌కు సమర్పించారు. అంతకుముందు మునిసిపల్ పార్క్ నుంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వరకు ర్యాలీగా వచ్చి ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆశా యూనియన్ నాయకులు విజయలక్ష్మి, రాధిక, అంజమ్మ, శశికళ, అనురాధ, జ్యోతి, శాంతి, ఆనందలతో పాటు 170 మంది ఆశావర్కర్లు పాల్గొన్నారు.

ఓటర్లుగా నమోదు చేసుకోవాలి : కలెక్టర్

జోగులాంబ గద్వాల : అక్టోబర్ 1, 2023 నాటికి 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరినీ ఓటర్లుగా నమోదు చేసేందుకు అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులను ఆదేశించారు. మంగళవారం ధరూర్ మండల కేంద్రంలోనీ తహసీల్దార్ కార్యాలయంలోబీఎల్వోలు సూపర్వైజర్లతో ఓటర్ నమోదుపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫారం –6 ద్వారా వచ్చిన దరఖాస్తులను ఆన్లైన్లో స్వయంగా నమోదు చేసి ఈ యాప్ లో అప్లోడ్ చేశారు. ఇంకా మండలంలో ఎంతమంది కొత్త ఓటరు గా నమోదు చేసుకు న్నారని వివరాలు అడిగి అడిగి తెలుసుకున్నారు. బీఎల్వోలు ,సూపర్వైజర్లు 18 సంవ త్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఫారం – 6 ద్వారా ఓటర్‌గా నమోదుచేసి ఆన్లైన్లో అప్లోడ్ చేయాలన్నారు. ఓటరు జాబి తాలో మార్పులు చేర్పులు ఉంటే ఫారం 7 ,8 ద్వారా వా టిని మార్చాల న్నారు. ఎవరైనా ఓటరు మరణిస్తే వారి డెత్ సర్టిఫికెట్ తీసు కొని జాబితా నుంచి వారి పేర్లను తొలగి ంచాలన్నారు. మండలంలో ఎంతమంది ఓటర్లు నమోదు అయ్యారో.. ఎంత మంది ఓటర్లను తొలగించారో పూర్తిస్థాయిలో నివేదిక ఏరోజుకారోజు పంపాలని పేర్కొన్నారు. స్పెషల్ స మ్మరీ రివిజన్ ప్రకారం.. సెప్టెంబర్ 2, 3 తేదీలలో ఓటర్ నమోదుపై అవగాహన కార్యక్రమాలు ఉంటాయని, తప్పని సరిగా 18 సంవత్సరాలు నిండిన వారు ఓటర్‌గా నమోదు చేసుకోవాలని సూచి ంచారు. ఏవైనా మార్పులు ఉంటే చివరి అవకాశంగా ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. డూప్లికేట్ ఓటర్లు ఉంటే తొలగించాలన్నారు. డూప్లికేట్ ఓటర్లు లేరని సంతకం చేసి సర్టిఫికెట్ ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. ఇంటి నెంబర్ లేనిచో మార్పించాలని తెలిపారు. ఇప్పటివరకు ఎన్ని ఫామ్స్ వచ్చాయి.. ఇంకా ఎన్ని రావాల్సి ఉంది.. వచ్చిన వాటిని ఏరోజు కారోజు అప్‌లోడ్ చేయాలని సూచించారు. గ్రామ పంచాయతీలలో పంచాయతీ కార్యదర్శులు ఓటరు నమోదుపై, మార్పులపై టామ్ టామ్ ద్వారా ప్రజలకు తెలియజేయాలన్నారు. ఈ సమావేశంలో తహసీల్దార్, సీ సెక్షన్ నరేష్, బీఎల్వోలు, సూపర్‌వైజర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



జోగులాంబ గద్వాలలో..



నారాయణపేట టౌన్‌లో..

నారాయణపేట టౌన్ : 18 ఏళ్లు పైబడిన ప్రతి ఒక్కరూ ఓటర్‌గా పేరు నమోదు చేసుకోవాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. మంగళవారం కలెక్టర్ సమావేశ మందిరంలో స్వీప్ నిర్వహణపై విద్యాశాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాటా ్డుతూ డిగ్రీ కళాశాల, కళాశాల, ఐటీఐ కళాశాలలో 18 ఏళ్ల పైబడిన విద్యార్థులను ఓటర్లుగా నమోదు చేయాలన్నారు. అక్టోబర్ 1, 2023 నాటికి 18 ఏళ్లు దాటిన వారిని ఫారం–6 ద్వారా నమోదు చేయాలన్నారు. ఓటర్ల నమోదుపై అవగాహన కల్పించాలన్నారు. ఇందుకు సిటీ కేబుల్ ద్వారా ఆటోలలో చురుకుగా ప్రచారం నిర్వహించి రెండు, మూడు రోజులలో ఓటర్ల నమోదు పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మాయాంక్ మిత్తల్, సీపీఓ,డీపీఓ, డీపీఆర్ఓ, విద్యాశాఖ అధికారులు, ఎలక్షన్ సూపరింటెండెంట్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

- కలెక్టర్ వల్లూరు క్రాంతి

జోగులాంబ గద్వాల : విద్యార్థిని, విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి సూచించారు. మంగళవారం ధరూర్ మండల కేంద్రంలోని ఎంపీపీఎస్, జెడ్పీ హైస్కూల్, రేవులపల్లి ఉన్నత పాఠశాలలను సందర్శించి మన ఊరు మనబడి కింద చేపట్టిన నిర్మాణాలను పరిశీలించారు. ప్రహరీ, కిచెన్ షెడ్ , మరుగుదొడ్లు, డైనింగ్ హాల్ తదితర పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎంపీపీ ఎస్ పాఠశాలలో విద్యార్థులతో మమేకమై ఐదవ తరగతి విద్యార్థినులతో ఇంగ్లీష్ పాఠం చదివించారు. సిలబస్ ప్రకారంగా బోధించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. జెడ్పీ హైస్కూల్లో జాతీయ క్రీడల దినోత్సవం సందర్భంగా ప్రముఖ హాకీక్రీడాకారుడు ధ్యాన్చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల రికార్డులు పరిశీలించి ఎంతమంది హాజరయ్యారని ఉపాధ్యాయులను, విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. చిన్న తనం నుండే క్రీడల వైపు ప్రోత్సహించి నైపుణ్యం కలిగిన క్రీడా కారులుగా తీర్చిదిద్దాలని అన్నారు. ప్రతి విద్యార్థి క్రీడల్లో రాణించి పేరు సంపాదించుకోవాలని పేర్కొన్నారు. అనంతరం రేవులపల్లి జెడ్పీ హైస్కూల్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సురేష్, డీ ఈ రాజేష్, హెచ్ఎం జ్యోత్స్న, హై స్కూల్ హెడ్మాస్టర్ ప్రతాపరెడ్డి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ధ్యాన్‌చంద్ జయంతి..

ఊట్కూర్ : శక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉట్కూర్ మండల కేంద్రంలోని గాంధీనగర్ లో నేషనల్ స్పోర్ట్స్ డే, ధ్యాన్‌చంద్ జయంతిని నిర్వహించారు ఈ సందర్భంగా వాలీబాల్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు జగదీష్ గౌడ్, శక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు శివ ప్రసాద్ రెడ్డి, నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ అనిల్ కుమార్ గౌడ్ పూజా కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వాలీబాల్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు జగదీష్‌గౌడ్ మాట్లాడుతూ యువకులు ప్రతి ఒక్కరూ ధ్యాన్ చంద్ స్ఫూర్తితో క్రీడలలో రాణించాలని ఆకాంక్షించారు. అలాగే శక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు శివ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ యువకులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలన్నారు. అలాగే నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ అనిల్ కుమార్‌గౌడ్ మాట్లాడుతూ యువకులు ధ్యాన్ చంద్ స్ఫూర్తి తో క్రీడలలో రాణించాలన్నారు.



జోగులాంబ గద్వాలలో..




ఊట్కూర్‌లో..

నెహ్రూ యువ కేంద్ర సహకారంతో శక్తి ఫౌండేషన్ తరుపున అనేక యువజన సంఘాల స్పోర్ట్స్ కిట్ ను అందజేశామని మునుముందు ఇంకా అనేక యువజన సంఘాలకు స్పోర్ట్స్ లో యువతను ప్రోత్సహించడానికి క్రీడా సామగ్రిని అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మనోహర్, నవీన్ గౌడ్, మహేష్ , నాని, నరేష్, యువకులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

శరీరాన్ని, మనసును ఏకం చేసేవే క్రీడలు..

శరీరాన్ని మనస్సును ఏకం చేసేవి క్రీడలు అని నిడుగుర్తి గ్రామ ఎంపీ యూపీఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం జాతీయ క్రీడ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని నిడుగుర్తి ఎంపీ యూపీఎస్ పాఠశాలలో మేజర్ ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పాఠశాలలో పనిచేస్తున్న వ్యాయమ ఉపాధ్యాయుడు ప్రవీణ్‌ను పూలమాల, శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మాట్లాడారు. ప్రతి ఒక్కరూ రోజూ కనీసం గంట పాటు ఆటలకి కేటాయించాలన్నారు. ఉపాధ్యాయులు సునీత, వెంకటప్ప, సుజాత, సలాం, లియాకత్, శ్రీనివాస్, ఆంజనేయులు, ప్రవీణ్ పాల్గొన్నారు.

4న జిల్లా సదస్సు : ఎస్‌కేఎం



జోగులాంబ గద్వాల : సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎం) జోగులాంబ గద్వాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 4న జిల్లా కేంద్రంలో సదస్సు నిర్వహించనున్నట్లు ఎస్కేయం నాయకులు తెలిపారు. మంగళవారం స్థానిక సీఐటీయూ జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో తెలంగాణ రైతాంగ సమితి రాష్ట్ర ప్రధానకార్యదర్శి జీ. గోపాల్ , తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వీవీ. నరసింహ, రైతు సంఘం నాయకులు ఆశన్న పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గతంలో రైతులకు రాతపూర్వకంగా ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కనీస మద్దతు ధరల చట్టం చేయాలని, విద్యుత్ సవరణ బిల్లు 2020ని రద్దు చేయాలని, రైతుల రుణాలన్నీ మాఫీ చేయాలని, రుణ విమోచన చట్టం చేయాలని, రైతులకు అనుకూలంగా ఫసల్ బీమా పథకాన్ని మార్చాలని, కౌలు రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరుగుతున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ 4వ న జిల్లా కేంద్రంలోని టీఎన్‌జీఓ హాల్‌లో ఉదయం 10 గంటలకు జరిగే జిల్లా సదస్సుకు జిల్లాలోని రైతులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో రైతు సంఘాల నాయకులు ఖాజా, ఖాసీం, శ్రీనివాసులు, జీ. గోపాల్, వీవీ నరసింహ, ఆశన్న పాల్గొన్నారు.

ఓటుహక్కు వజ్రాయుధం : తహసీల్దార్

కోస్గి : 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని, సమర్థవంతమైన నాయకుడ్ని ఎన్నుకునేందుకు ఓటు హక్కు వజ్రాయుధం వలే పనిచేస్తుందని తహసీల్దార్ బక్క శ్రీనివాసులు అన్నారు. మంగళవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఓటు హక్కు నమోదుపై ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబర్ 1 నాటికి 18ఏళ్లు నిండబోతున్న యువతీ, యువకులు ఓటు హక్కును ఓటర్ జాబితాలో నమోదు చేసుకోవాలని అన్నారు. సెప్టెంబర్ 2,3 తేదీలలో ప్రత్యేక డ్రైవ్ ద్వారా ఓటర్ నమోదును, మార్పులు చేర్పులకు అవకాశం ఉంటుందని అన్నారు. అనంతరం పలువురు యువతీ, యువకులే ఓటు హక్కును నమోదు చేయించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ బుగ్గే సాబ్, కళాశాల ఉపాధ్యాయ బృందం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



హామీలు నెరవేర్చడంలో బీఆర్ఎస్ విఫలం

- టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఎస్.ఆంజనేయులు

అలంపూర్ : ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందని టీడీపీ అలంపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఎస్.ఆంజనేయులు విమర్శించారు. మంగళవారం అలంపూర్ తహసీల్దార్ మంజులకు టీడీపీ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా టీడీపీ అలంపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి మాట్లాడుతూ దరఖాస్తు చేసుకున్న ప్రతి లబ్ధిదారునికి గృహలక్ష్మి పథకం వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి రూ.3వేల16లు ఇవ్వాలని, వెంటనే నోటిఫికేషన్లు విడుదల చేసి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు మద్దిలేటి, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ ముజీబ్, ఉండవల్లి మండల అధ్యక్షుడు రవికుమార్ గౌడ్, నాగర్ కర్నూల్ పార్లమెంటు కార్యదర్శి చంద్రశేఖర్ నాయుడు, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి విశ్వం, నాయకులు భాస్కర్, వలీ, మక్బుల్ తదితరులు పాల్గొన్నారు.

కోస్గి : ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమయిందని టీడీపీ కొడంగల్ నియోజకవర్గ ఇన్చార్జి శ్యామల వెంకటప్రసాద్ అన్నారు. మంగళవారం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ బక్క శ్రీనివాసులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ స్వయంగా కోస్గి మండలాన్ని రెవెన్యూ డివిజన్ గా చేస్తానని హామీ ఇచ్చారని, జిల్లాల విభజన సందర్భంగా ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి సైతం కోస్గి రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చి ఇప్పటివరకు ఆ దిశలో పని చేయకపోవటం విడ్డూరంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబ్‌నగర్ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి అంబదాస్, మున్సిపల్ నాయకులు వెంకటేష్, అంజి, చెన్నప్ప, వసంతు, కొడంగల్ మండల అధ్యక్షులు ఎం ఏ రహీం రైతు సంఘం విభాగం జిల్లా నాయకులు అమృతా రెడ్డి , చెన్నారపు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



అలంపూర్‌లో..




కోస్గిలో..

విద్యార్థినులకు సైకిళ్ల పంపిణీ

క్రిష్టా : గ్రామీణ నిరుపేద విద్యార్థులకు వీజేఆర్ ఫౌండేషన్ అధినేత వర్కటం జగనాథ్‌రెడ్డి సైకిళ్ల పంపిణీ చేశారు. మంగళవారం మండలంలోని కున్సీ గ్రామ జెడ్పీహెచ్‌ఎస్‌లో పదో తరగతి చదువుతున్న బాలికలకు బీఆర్ఎస్ నాయకుడు వర్కటం జగనాథ్‌రెడ్డి తన సొంతఖర్చులతో సైకిళ్లను పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులు వీజేఆర్‌కు రాఖీ కట్టారు ,ఉపాధ్యాయులు ఆయన్ని శాలువా పూలమాలతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా వీజేఆర్ మాట్లాడుతూ విద్యార్థినులు చదువుకొని భవిష్యత్‌లో ఉద్యోగం సంపాదిం చాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. సర్పంచ్ శంకరమ్మ ఆంజనేయులు గౌడ్, సోమశేఖర్ గౌడ్, రామచందర్, నల్లే నర్సప్ప, బాలరాజ్ పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో చేరిక..



ఊట్కూర్ : బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు , అభివృద్ధిని చూసి ఇతర పార్టీల కార్యకర్తలు , అభిమానులు బీఆర్ఎస్‌లో చేరుతు న్నట్లు మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం మండ లంలోని పెద్దపొర్ల గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు చాపలి అంజప్ప ఆధ్వర్య ంలో వివిధ పార్టీలకు చెందిన దాదాపు 20 మంది యువకులు మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి మక్తల్ ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్ర మంలో ఆర్. ఎం.పీ రఘు, భీమయ్య , గుంతల కురుమూర్తి, చాకలి రవి, వినోద్, వలియోద్దీన్ గుర్రాల నర్సింహులు, వెంకటయ్య, వడ్ల సత్యనా రాయ ణతో పాటు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు సన్మానం ..

మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డిని మరోసారి ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించడం పట్ల పెద్దపొర్ల గ్రామ బీఆర్ఎస్ నాయకులు ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో ఘనంగా సన్మానించారు.

పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు

- బండ్ల సాయి సాకేత్ రెడ్డి



జోగులాంబ గద్వాల : పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను నేరుగా లబ్ధిదారులకు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అని ఎమ్మెల్యే తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి అన్నారు. మంగళవారం ఇంటింటికీ కృష్ణన్న ప్రచారంలో భాగంగా గద్వాల మండలంలోని ఎర్రవల్లి, వీరాపురం గ్రామలలో ఎమ్మెల్యే తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి పాల్గొని ప్రచారం చేశారు. గ్రామాల్లో నేతన్నాల స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంది స్తున్న ఆసరా పింఛన్ హసహాయుల జీవితాల్లో ఉషోదయాన్ని నింపుతుందని అన్నారు.ఎర్రవల్లి గ్రామంలో కొన్ని ఏళ్లుగా ఉన్న విద్యుత్ సమస్యను దగ్గరుండి పరిష్కరించామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సు భాన్, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు చెన్నయ్య, ఎంపీపీ ప్రతాప్ గౌడ్, సర్పంచులు సత్యరెడ్డి, ఉపసర్పంచ్ కేకే గోవిందు, సీనియర్ నాయ కులు నాగర్‌దొడ్డి వెంకట్రామములు,యూత్‌సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఎడ్యుకేషన్ కిడ్స్ పంపిణీ

ఊట్కూర్ : మండలకేంద్రంలోని ఐషా సాల్పియా మదర్స మిల్లత్ ఇస్లామియా హైస్కూల్ తదితర పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మొహమ్మద్ యూసుఫ్ , మెమోరియల్ అండ్ ఎడ్యుకేషన్ వెల్ఫేర్ సొసైటీ నారాయణపేట వారి ఆధ్వర్యంలో ఎడ్యుకేషన్ కిడ్స్‌ను దాదాపు 500 మంది విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మైనార్టీ పెద్దలు మాట్లాడుతూ విద్యార్థులకు ఎడ్యుకేషన్ కిడ్స్ పంపిణీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్ర మంలో మైనార్టీ నాయకుడు కుర్షిత్ సాబ్ ,మక్బూల్ అహ్మద్, అబ్దుల్ రహీం (పొర్ల), ఇస్మాయిల్ ,సైఫ్ ఉల్లా ఖాన్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

విశ్వరూప మహాసభను జయప్రదం చేయండి

గట్టు : సెప్టెంబర్‌లో హైదరాబాదులో జరిగే మాదిగ విశ్వరూప మహాసభను జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ కే టి దొడ్డి మండల ఎమ్మార్పీఎస్ మందకృష్ణ ఆదేశాలమేరకు.. ఇన్‌చార్జి జంబయ్య మండలంలోని సుల్తాన్పురం, సోంపురం గ్రామాల్లో సోమవారం రాత్రి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం తీవ్ర జాప్యం చేస్తుండడాన్ని నిరసిస్తూ.. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ తలపెట్టిన మాదిగల విశ్వరూప మహాసభలో ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

బీజేపీ,బీఆర్ఎస్‌లను తరిమి కొట్టాలి

- కాంగ్రెస్ తాలూకా కో ఆర్డినేటర్ సరిత

గట్టు : బీఆర్ఎస్, బీజేపీలను తరిమి కొట్టాల్సిన సమయం ఆసన్నమైందని కాంగ్రెస్ తాలూకా కో ఆర్డినేటర్ సరిత అన్నారు. మంగళవారం మండలంలోని మల్లాపూరం గ్రామంలో తిరుగబడుదాం.. తరిమికోడుదాం కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జోగులాంబ గద్వాల జిల్లా కాంగ్రెస్ నాయకురాలు జెడ్పీ చైర్ పర్సన్ సరిత హాజరై కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు. వారికి గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా గామ దేవతలను దర్శించుకున్నారు. అనంతరం జెడ్పీ చైర్ పర్సన్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బండ్ల చంద్రశేఖర్ రెడ్డి, వెంకటస్వామి గౌడ్, ఉప సర్పంచ్ కంబయ్య, మాజీ ఎంపీటీసీ కంబయ్య, గట్టు కృష్ణ, గట్టు మండల అధ్యక్షుడు మాహబాషా, మహదేవ్, అమరావాయి కృష్ణారెడ్డి, తిరుమలేష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

పదోన్నతితో బాధ్యత పెరుగుతుంది : ఎస్పీ

నారాయణపేటటౌన్ : నారాయణపేట టౌన్ పోలీస్ స్టేషన్ కి చెందిన 1998 బ్యాచ్ కానిస్టేబుల్ జె .వెంకట్రాములు ఎస్పీలో అటాచ్డ్‌గా విధులు నిర్వహి స్తూ హెడ్‌కానిస్టేబుల్‌గా పదోన్నతి పొందారు. మంగళవారం ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లును ఎస్పీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్పీ హెడ్ కానిస్టేబుల్ పట్టీలను అలంకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో పదోన్నతి ఉత్సాహంతో పాటు మరింత బాధ్యత పెంచుతుందని అన్నారు. విధి నిర్వహణలో తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ ప్రజలకు సేవ చేయడంలో తమ వంతు కృషి చేయాలని, కష్టపడి పని చేస్తే ఎప్పటికైనా మంచి గుర్తింపు లభిస్తుందని ఎస్పీ తెలిపారు.

ఆలూరు ఉపసర్పంచ్ మృతి

గట్టు : మండలంలోని ఆలూరు గ్రామ ఉపసర్పంచ్ బోయ కర్రెప్ప సోమవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. ఈవిషయం తెలుసుకున్న జెడ్పీటీసీ బస్సు శ్యామల హనుమంత నాయుడు మంగళవారం ఆలూరు గ్రామా నికి చేరుకొని ఉప సర్పంచ్ పార్థీవదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడి మనోధైర్యం కల్పిం చారు. ఈ కార్యక్రమంలో ఆలూరు గ్రామ సర్పంచ్ తిమ్మప్ప , గట్టు ఎస్. రాము, కిష్టప్ప, పొగాకు వీరన్న, బస్సప్ప, స్వాములు, మాల తిమ్మప్ప, రాజు పాల్గొన్నారు.